epaper.samayamdaily.net
APTEL/2006/18267

# సమయం

మన గొంతుకకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

S TV SAMAYAM

సంపుటి: 18 | సంచిక: 324 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 5 ఆగస్టు 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 |

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

# ఆదాయమే కాదు.. ప్రజారోగ్యం ముఖ్యం

## నాణ్యతలేని మద్యంతో ప్రజల ప్రాణాలు హరించారు

## మద్యం పాలసీపై సీఎం చంద్రబాబు సమీక్ష



**మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చని సీఎం అన్నారు.**

**అమరావతి :** మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. సోమవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో

మిగతా 5 లో



# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

- అన్ని రాజకీయ పార్టీలు అభిప్రాయాలను తీసుకుంటాం
- ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం
- అసెంబ్లీలో చర్చకు పెడతామని రేవంత్ రెడ్డి ప్రకటన

**హైదరాబాద్,ఆగస్ట్ 4:** కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు

మిగతా 2 లో

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

- 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ
- లిల్లీ ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

02





03

# కవిత ఎవరో తెలియదు!

కవిత బీసీ రిజర్వేషన్ల ధర్నా ఓ జోక్
మంత్రి కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్య



# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

02

# రాహుల్‌పై సుప్రీం ఫైర్



చైనా దురాక్రమణ మీకెలా తెలుసు?
మీరు భారతీయులైతే అలా మాట్లాడరు!
తీవ్రంగా మందలించిన అత్యున్నత న్యాయస్థానం

04



05

# కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ సక్సెస్

చిత్తూరు జిల్లాలో ఏనుగులను తరిమి కొట్టిన కుంకీ
అటవీ అధికారులను అభినందించిన పవన్ కళ్యాణ్



03

# 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం

కేవలం బీసీలకే 42శాతం రిజర్వేషన్లు
తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు

# కొందరిని అరెస్ట్ చేసినా భయపడేది లేదు

## అది కాళేశ్వరం కాదు.. కాంగ్రెస్ కమిషన్

### కాంగ్రెస్ దుష్ప్రాచారాన్ని ఎండగట్టాలి

### పార్టీ శ్రేణులకు కేసీఆర్ పిలుపు

కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి కేసీఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరా దన్నవాడు అజ్ఞాని అని అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.



02

# తిరుమల భద్రతకు టీటీడీ పెద్దపీట

- ఆధార్ వివరాలు తీసుకోమంటే విమర్శలా
- భూమన వ్యాఖ్యలపై మండిపడ్డ భాను ప్రకాశ్

04



# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజీనామా

వివరాలు 2వ పేజీలో




# సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం

## పోలీసులకు వరుస ఫిర్యాదులు రాక

## మరో నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు

**హైదరాబాద్, ఆగస్ట్ 4:** సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ సంస్థ నిర్వాహకులు ఐవీఎఫ్ చికిత్సకు వచ్చిన వారిని సరోగసి పేరిట మోసం చేసి డబ్బులు తీసుకున్నారని ఫిర్యాదులు అందాయి. పలువురు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో ఈ మేరకు గోపాలపురం పోలీసులు మరో 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. తమకు అందించిన మెడికల్ రిపోర్టులు తీసుకొచ్చి బాధితులు ఫిర్యాదు చేస్తున్నారు. నల్గొండకు చెందిన దంపతుల నుంచి ఫెర్టిలిటీ నిర్వాహకురాలు నమ్రత రూ.44 లక్షలు కాజేసింది. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, సదానందం, చెన్నారావు, అర్చన, సురేఖపై కేసు నమోదైంది. హైదరాబాద్‌కు చెందిన బాధితురాలి ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదైంది. సరోగసి చేస్తామని బాధితురాలికి నమ్రత హార్మోన్ ఇంజక్షన్‌లు ఇచ్చింది. కొన్ని రోజుల తర్వాత కల్యాణి గ్యాంగ్ విశాఖకు పిలిచి స్పెర్మ్ తీసుకొని పంపింది. ఈ వ్యవహారంలో సరోగసి పేరుతో రూ.18 లక్షలు కాజేశారు. ఈ ఘటనకు సంబంధించి నమ్రత, డా.విద్యులత, కల్యాణి, శేషగిరి, శ్రీనివాసరెడ్డిపై కేసు నమోదైంది. ఎన్నారైలను కూడా నమ్రత గ్యాంగ్ మోసం చేసినట్లు ఫిర్యాదు అందింది. బాధితుల నుంచి రూ.25 లక్షలు కాజేశారు. దీంతో నమ్రతపై పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌కు చెందిన బాధితుల నుంచి ఈ గ్యాంగ్ రూ.50 లక్షలు కాజేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, చెన్నారావు, సురేఖపై కేసు నమోదు చేశారు.

# కాళేశ్వరం అప్పులపై వడ్డీ తగ్గించే అంశం

## ప్రాజెక్టు పూర్తి చేస్తే పరిశీలిస్తామన్న కేంద్రం

## లోక్‌సభలో ఎంపీ చామల ప్రశ్నకు సమాధానం

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 4:** కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రుణాల చెల్లింపు, రీషెడ్యూల్ మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయి. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రుణాలు ఇచ్చాయి. పీఎఫ్‌సీ, ఆర్‌ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు.. వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయి. వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్‌ఈసీ పొడిగించింది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాతే రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపును పరిశీలిస్తాం అని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల రిస్ట్రక్చర్‌కు తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని కేంద్రమంత్రి పంకజ్ చౌదరి గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్‌ఈసీ పొడిగించిందని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపు పరిశీలిస్తామని చెప్పుకొచ్చారు.

# బిఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

**మహబూబ్‌నగర్, ఆగస్ట్ 4 :** భారత్ రాష్ట్ర సమితి పార్టీకి పెద్ద షాక్‌గా మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు గువ్వల బాలరాజు రాజీనామా చేశారు. సోమవారం తన పదవులు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం సులభం కాదని, ముఖ్యంగా ఐక్యత అవసరమైన ఈ సమయంలో బాధతో తీసుకున్న నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. మన నాయకత్వంలో నేర్చుకున్నాను, ఎదిగాను, సేవ చేసాను. పార్టీ ద్వారా లభించిన గుర్తింపు, గౌరవాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని గువ్వల తెలిపారు. అలాగే, నా మిషన్ మాత్రం కొనసాగుతుంది – చివరి వరుసలో ఉన్న వ్యక్తిని నిలబెట్టడం నా లక్ష్యం అని స్పష్టం చేశారు. గువ్వల బలరాజు తన రాజీనామా వెనుక ఎటువంటి నిందలు లేవని, కేవలం గౌరవం , కృతజ్ఞతతోనే పార్టీకి వీడ్కోలు చెబుతున్నానని చెప్పారు. 'ఇది బాధతో కూడిన రాజీనామా – కానీ పార్టీ పట్ల నా గౌరవం మారదఅని తుది వాక్యంలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఈనెల 9న గువ్వల బాలరాజు బీజేపీలో చేరనున్నారు.

# మద్యం మత్తులో ఆర్మీ అధికారి డ్రైవింగ్

## ర్యాష్ డ్రైవింగ్‌తో 30మందికి గాయాలు

**నాగ్‌పూర్,ఆగస్ట్ 4 :** మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో దారుణం చోటు చేసుకుంది. ఓ ఆర్మీ అధికారి మద్యం మత్తులో కారు నడిపి 30 మందిని ఢీకొట్టాడు. హర్షపాల్ మహదేవ్ అనే ఆర్మీ అధికారి ఆదివారం రాత్రి 8.30 గంటలకు నాగర్ధాన్‌లోని దుర్గా చౌక్ నుంచి హమ్లాపురికి కారు బయలుదేరాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న అతని డ్రైవింగ్‌లో కారు నియంత్రణ కోల్పోయి 30 మంది పాదచారులను ఢీకొట్టింది. అనంతరం బోల్తాపడి.. పక్కనే ఉన్న కాలువలో పడిపోయింది. స్థానికులు హర్షపాల్‌ను కారులో నుంచి బయటకు తీసి నిర్లక్ష్యంగా కారు నడిపినందుకు బాధితుల బంధువులతో కలిసి చితకబాదారు. తీవ్రంగా దాడి చేయడంతో ఆర్మీ అధికారి ముఖంపై తీవ్ర గాయలయ్యాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని.. హర్షపాల్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడికి స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఘటనలో గాయపడిన వారికి కూడా వైద్యం అందిస్తున్నట్లు– పోలీసులు తెలిపారు. అస్సాంలోని సైన్యంలో సదరు వ్యక్తి పని చేస్తున్నట్లు– నాలుగు రోజుల సెలవుల్లో భాగంగా మహారాష్ట్రలోని స్వగ్రామం వచ్చినట్లు– పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

**హైదరాబాద్, ఆగస్ట్ 4:** లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్‌కు గుర్తింపు లభించిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో ఫార్మా కంపెనీలకు జినోమ్ వ్యాలీ ప్రత్యేకమైనది అన్నారు. అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని సీఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ ఉంటుందని తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10శాతం తెలంగాణ నుంచే అందిస్తామని, హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు, అత్యధిక వ్యాక్సిన్లు తయారవుతు న్నాయన్నారు. పరిశ్రమలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా మారుస్తామని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నాయని చె ప్పారు. 200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన



కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నొవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు– చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ–కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన– అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో–టె–క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు–కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

## హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

## నాలాలు పొంగి పొర్లడంతో ట్రాఫిక్ జామ్

## అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిక

**హైదరాబాద్, ఆగస్ట్ 4:** కొన్నిరోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి జల్లులకబురు చెప్పింది. సోమవారం తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అనుకున్నట్లుగానే వర్షాలు రాష్ట్రం అంతటా విస్తరించాయి. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం రైతులకు కాస్త ఊరటనిచ్చు అశంమని చెప్పవచ్చు. రంగారెడ్డి, వికారదాబాద్, నల్గొండ జిల్లాల్లో కొన్ని ఏరియాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మంచిర్యాలు, మెదక్, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, జిల్లాలలో తదుపరి 2–3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌లో వాన బీభత్సం సృష్టించింది. సోమవారం మధ్యాహ్నం మొదలైన వాన నాన్ స్టాప్ గా కురుస్తూ నగరాన్ని ముంచేసింది. కుండపోత అనే పదం కూడా తక్కువే అన్నట్లుగా కురిసిన వానకు నగరంలో ఎక్కడ చూసినా నీళ్లతో వాగులు, చెరువులను తలపించాయి. రోడ్లన్నీ నదులను గుర్తు చేశాయి. సుమారు గంటకు పైగా వర్షం కురుస్తూనే ఉంది. పలు ప్రాంతాల్లోమోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఇవాళ కురిసిన వర్షంలో సిటీలోనే సంపన్న ఏరియాగా పేరున్న జూబ్లీహిల్స్ లో అత్యధిక వర్షపాతం నమోదైంది. జడివాన కురిసినట్లుగా వర్షం దంచికొట్టడంతో జూబ్లీహిల్స్‌లో 7.4 –ప వర్షపాతం నమోదైనట్లు– వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటలోగా ఇంత వర్షపాతం నమోదవ్వడం చాలా కాలం తర్వాత నగర వాసులు చూస్తున్నారు. జూబ్లీహిల్స్ తర్వాత మెహిదీపట్నంలో 5.3 –ప వర్షం కురిసింది. ఆ తర్వాత శ్రీనగర్ కాలనీ లో 5 సెంటీ–మీటర్ల వాన నమోదైంది. ఆ తర్వాత వర్షపాతం వరుసగా బంజారాహిల్స్ 4.6, యూసఫ్ గూడా 3.9 , ఖైరతాబాద్ 3.6 , మైత్రివనం 3.4, కూకట్ పల్లి3, మెహిదీపట్నం 3 సెంటీ–మీటర్ల వర్షపాతం నమోందైంది. మరోవైపు రాజేంద్రనగర్, కాప్రా, చర్లపల్లి, గాంధీభవన్, అత్తాపూర్, ఫలక్నామా, మల్కాజిగిరి, మూసాపేట్, ఏఎస్ రావు నగర్, మాదాపూర్, మల్లపల్లి, గోషామహల్, ఆనంద్ బాగ్ ఏరియాల్లో 2 –ప వర్షం కురిసినట్లు– వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక భారీ వర్షం కారణంగా నగరవాసులు బయటికి రావద్దని సిటీ– ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు సూచించారు. నాలాలు పొంగుతుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జాం అవుతున్న కారణంగా.. రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ లో ఇరుక్కుంటారని హెచ్చరించారు. వాన నిలిచే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో ఎన్నడూ లేనంత వాన కురుస్తోంది. దీంతో నగరంలో వీధులన్నీ జలమయం



అయ్యాయి. భారీ వరద కారణంగారోడ్లు వాగులు, నదులను తలపిస్తున్నాయి. నాలాలు పొంగుతున్నాయి. పట్టగలే సాయంత్రం అయినట్లుగా మారిపోయింది పరిస్థితి. దీంతో పోలీసులు వాహనదారులకు, హైదరాబాదీలకు సూచనలు చేశారు. అదే విధంగా ఆఫీసుల్లో ఉన్న వాళ్లు వర్షం నిలిచే వరకు బయల్దేరవద్దని హెచ్చరించారు. భారీగా వరద పారుతుండటంతో రోడ్లపైన వాహనాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భారీగా ట్రాఫిక్ జాం అయ్యే అవకాశం ఉండటంతో వర్షం కాస్త రిలీఫ్ ఇచ్చిన తర్వాతే బయలు దేరాలని సూచించారు పోలీసులు. సిటీ– మొత్తానికి ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే చాన్స్ ఉందని.. ఎక్కడ ఉన్నవాళ్లు అక్కడే ఉండాలని సూచించారు. నగరవాసులు ఏదైనా ప్రదామానికి గురైతే 100 కు డయల్ చేయాలని సూచించారు.

# కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్

## కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు

## కాంగ్రెస్ దుష్ప్రాచారాన్ని ఎండగట్టాలి

## పార్టీ శ్రేణులకు కెసిఆర్ పిలుపు



**గజ్వేల్, ఆగస్ట్ 4:** కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఆదివారం సమావేశమై.. చర్చించింది. ఈ కమిటీ అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో సోమవారం జరిగిన కేబినెట్ భేటీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్ట్‌కు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది. ఇదిఆవుంటే కేసీఆర్ యాగం చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

# బ్యారేజీల నిర్మాణంలో కేసీఆర్‌దే తుది నిర్ణయం

## కాళేశ్వరం నివేదేకపై అధికారుల కమిటీ అధ్యయనం



**హైదరాబాద్, ఆగస్ట్ 4:** కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అధికారుల కమిటీ అధ్యయనం చేసింది. దీని సారాంశాన్ని సిద్ధం చేసింది. అందులోని వివరాల ప్రకారం.. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణ నిర్ణయం అప్పటి సీఎం కేసీఆర్‌దేనని నిర్ధారించారు. నిపుణుల కమిటీ నివేదికను అప్పటి సీఎం కేసీఆర్, నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు పక్కకు పెట్టారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదన్నది సహేతుక కారణం కాదు. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం జరగలేదు. వ్యాప్కోస్ నివేదిక, డీపీఆర్ కంటే ముందే బ్యారేజీలకు సిద్ధం అయ్యారు. టెండర్లు, ఓ అండ్ ఎం డిజైన్, నాణ్యతలో లోపాలున్నాయి. బ్యారేజీల నిర్మాణానికి పూర్తి బాధ్యత అప్పటి సీఎం కేసీఆర్‌దే. జవాబుదారీతనం, పాలనాపరమైన విధానాలు పాటించలేదు. పాలనా విధానాలు అనుసరించకుండా హరీశ్‌రావు ఆదేశాలు ఇచ్చారు. ఆర్థిక జవాబుదారీ తనాన్ని అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ పాటించలేదు. కాళేశ్వరం బోర్డులో అధికారులు ఉన్నా వారికి సంబంధం లేదని ఈటల చెప్పారు. ప్రణాళిక, నిర్మాణం, ఓ అండ్ ఎం, నీటినిల్వ, ఆర్థిక అంశాలకు అప్పటి సీఎందే బాధ్యని అన్నారు. కాళేశ్వరంలో ఆర్థిక అవకతవకలు, నిబంధనల ఉల్లంఘన జరిగింది. ప్రాజెక్టు అధికారులు, నిర్మాణ సంస్థతో కుమ్మక్కయ్యారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైంది. బ్యారేజీలు దెబ్బతినడానికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణం. నిర్మాణ స్థలం మార్పు, అంచనాల సవరింపులో అవకతవకలున్నాయి. డిజైన్ల లోపాలు, నాణ్యత తనిఖీలు లేకపోవడంతో నష్టం జరిగింది. ప్రజాధనం దుర్వినియోగానికి బోర్డు సభ్యులు కూడా బాధ్యులు. కాళేశ్వరం బోర్డులోని అధికారులపై క్రిమినల్ బీచ్ ఆఫ్ ట్రస్ట్ కింద చర్యలు తీసుకోవాలి. మేడిగడ్డ నిర్మాణంపై ఎల్ అండ్ టీ సంస్థకు ఎలాంటి సర్టిఫికెట్లు– ఇవ్వొద్దు. బ్యారేజీ ఏడో బ్లాక్‌ను ఆ సంస్థ పునరుద్ధరించాలి. ఇతర ఆనకట్టల్లో లోపాల సవరణ కూడా చేయాల్సిందే. ఈ వ్యయాన్ని ఎల్ అండ్ టీనే భరించాలని ఈ మేరకు నివేదిక సారాంశాన్ని అధికారుల కమిటీ వెల్లడించింది.

# కల్వకుంట్ల కవిత ఎవరో తెలియదు!

- కవిత బీసీ రిజర్వేషన్ల ధర్నా ఓ జోక్
- మంత్రి కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్య
- నల్లగొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి ఇందిరాభవన్‌గా నామకరణం
- ఫోన్ చేసి అభినందించిన సీఎం



**నల్లగొండ, ఆగస్ట్ 4:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎవరో తనకు తెలియదు అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత బీసీ ధర్నా జోక్ అని ఎద్దేవా చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కోట్లాడుతాం అని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం చేస్తా అని కవిత తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. 'క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశాం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో మొదటి ఏడాది నేను బాధపడ్డాను. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే ఆనందంగా ఉంది. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమానమే. నల్లగొండ జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలో పూర్తి చేస్తాం' అని మంత్రి చెప్పారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఇందిరా భవన్‌గా నామకరణం చేయగా, సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం ఫోన్ చేయగా.. స్పీకర్ ఆన్ చేసి మాట్లాడారు. మీరు మరలా సీఎం కావాలని ప్రత్యేక పూజలు చేశా అని సీఎంకు మంత్రి తెలిపారు. అందుకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. ఆపై మిగతా ఎమ్మెల్యేలతో సీఎం మాట్లాడారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను, భూమి పూజకు సంబంధించిన వివరాలను సీఎంకు మంత్రి వివరించారు. స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ, క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కందూరు జైవీర్ రెడ్డి హాజరయ్యారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

- ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష
- కోర్టు అనుమతి నిరాకరణతో విరమణ




**హైదరాబాద్,ఆగస్ట్ 4 :** ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు- తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరఫున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను ఇంతటితో ముగిస్తున్నామన్నారు. ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదన్నారు. మీరు రాష్ట్రపతి వద్దకు వెళ్లండంటూ తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఆమె సూచించారు. అంతకుముందు ఆమె ఇందిరాపర్క్ వద్ద దీక్షకు దిగారు. తెలంగాణ జాగృతి ఈరోజు చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీఆర్ అంబేడ్కర్, ఫులే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళి అర్పించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున కార్యకర్తలు, తెలంగాణ జాగృతి శ్రేణులు తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలి, ఆర్థిక అవకాశాలు రావాలి. సమాజంలో సగ భాగం బీసీలు ఉన్నారు. వాళ్లకు రాజకీయంగా సమ ప్రాధాన్యం దక్కాలనే ఉక్కు సంకల్పంతో ఈ దీక్ష చేపట్టాం. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లు బీసీలకు న్యాయం చేయాలని గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడుతున్నాం. అందరి ఆకాంక్ష ఒకటే.. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం భాజపా మీద నెపం పెట్టి తప్పించు కోవాలని చూస్తోంది. బీసీ బిల్లుపై భాజపా లేవనెత్తిన అనుమానాలను సీఎం నివృత్తి చేయాలి. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వాలి. ముస్లింలను మినహాయించి బీసీలకే 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పాలి. అప్పుడు భాజపా ఎందుకు ఒప్పుకోదో మేమూ చూస్తాం. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్‌కు ప్రత్యేకంగా పార్లమెంటులో బిల్లు పెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇందుకు కృషి చేయాలని కవిత అన్నారు.

# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం



- అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం
- లక్షకోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం
- అసెంబ్లీలో చర్చకు పెడతామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన

**హైదరాబాద్,ఆగస్ట్ 4:** కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు- కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు-కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ- సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ ఛైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిపోయిందని సీఎం విమర్శించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రాయాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు. ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వేషంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపోర్ట్‌పై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.



# జర్నలిజంలో నైపుణ్యాలకే ప్రాధాన్యం

## మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్ట్ 4:** నైపుణ్యంతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలని తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి భవనంలో గిరిజన జర్నలిస్టులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టులు వృత్తితోపాటు తమని తాము తీర్చిదిద్దుకుంటూ జర్నలిజంపట్ల ఆసక్తి కనబరిచేలా వార్తలు రాయాలన్నారు. అందులోభాగంగానే గిరిజన జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణా తరగతులు ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా విడతల వారీగా ఈ జర్నలిస్టుల శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సమాచార శాఖ అదనపు సంచాలకులు డిఎస్ జగన్ మాట్లాడుతూ, గిరిజన జర్నలిస్టులకు మీడియా అకాడమి శిక్షణా తరగతులు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. శిక్షణా తరగతులలో ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు-మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్‌లో వస్తున్న వార్తల గురించి వివరించారు. దిశ ఎడిటర్ మార్కండేయ వార్తా కథనాలు-ప్రత్యేక కథనాలు ఎలా రాయాలో తెలియజేశారు. గిరిజన జర్నలిస్టులు అడవి బిడ్డలు కాబట్టి వారు ప్రత్యేక వ్యాసాలు రాయాలన్నారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం- 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, గిరిజన జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం

## కేవలం బీసీలకే 42శాతం రిజర్వేషన్లు

## తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు



**హైదరాబాద్, ఆగస్ట్ 4:** కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే దిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరని అన్నారు. బీసీల పేరు చెప్పి ముస్లింలకు ఇచ్చే కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని రామచందర్‌రావు అన్నారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.

# 50శాతం రిజర్వేషన్ల పరిమిత ఎత్తివేయకుండా అడ్డంకి

## బీజేపీ తీరుపై మండిపడ్డ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



**యాదాద్రి భువనగిరి, ఆగస్ట్ 4:** రిజర్వేషన్లపై యాభై శాతం క్యాప్‌ను ఎత్తేసేందుకు కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడిన ఆయన.. బీజీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించామని.. కానీ కేంద్రం ప్రభుత్వం అడ్డుపడుతోందని అన్నారు. బీసీల పట్ల బీజేపీ పార్టీకి ప్రేమ లేదన్నారు మహేష్ కుమార్ గౌడ్. మొదటి నుంచి బీసీ రిజర్వేషన్లపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాహాటంగానే వ్యతిరేకిస్తూన్నారని అన్నారు. ఎస్సి, ఎస్టి, బీసీ మైనార్టీల పట్ల ఎందుకు మీకు వివక్ష? అని కిషన్ రెడ్డి ని సూటిగా ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. ముస్లింలను సాకుగా చూపించి బీసీ బిల్లును అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం ఉందని.. ఇక్కడ మెలిక పెడుతున్నవళు అక్కడ ఎలా అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని ఆరవతేదీన జంతర్ మంతర్ వద్ద ముఖ్యమంత్రితో సహా అందరూ ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీలో చేపట్టనున్న ధర్నా గురించి మాట్లాడిన పీసీసీ చీఫ్.. బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధనకై పన్నెండు వందల మంది నాయకులు ఢిల్లీ వెళుతున్నట్లు తెలిపారు. వాకిటి శ్రీవారి , పొన్నం ప్రభాకర్, ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసి చర్లపల్లి నుంచి నాయకుల తో ఆలేరు వరకు -ట్రైన్ లోజర్నీ చేసినట్లు- చెప్పారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు యావత్ దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా మారిందన్నారు.

## సంపాదకీయం




# చట్టాలు కాలరాసి.. నీతివాక్యాలు మాట్లాడడమా?

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ మారడంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పెద్దగా సంచలనం కలిగించలేదు. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చినా పెద్దగా చర్చ సాగలేదు. ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడుతుందని బిఆర్ఎస్ ఆశపడింది. కానీ అలా జరగలేదు. అయితే ఈ విషయంలో ఎవరికి వారు తీర్పుపై తమకు అనుకూలంగా భాష్యాలు చెప్పుకున్నారు. నిజానికి చట్టాలను ఉల్లంఘిస్తున్న వారు చట్టాలను అమలు చేయాలని కోరడమే పెద్ద తప్పు. ఎన్నో చట్టాలను చట్టుబండలు చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేల విషయంలో మాత్రమే వారిని అనర్హులను చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. ఎందుకంటే వారు అధికారంలో ఉండగా గంపగుత్తగా టిడిపి, సిపిఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న విషయం ప్రజలు మరచిపోలేదు. వారిని ఎలా చేర్చుకున్నా తప్పే. ఎందుకంటే రాజకీయంగా నిజాయితీగా లేరని ఈ విషయం స్పష్టం చేసింది. దీనికి వక్రభాష్యాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలు మానుకోవాలి. గొర్రెల స్కామ్‌లో వేయికోట్లు, కాళేశ్వరంలో లక్షకోట్లు, రైతుబంధులో వేలకోట్లు, ఈ ఫార్ములా రేసులో కొన్నికోట్లు ఇలా దోచుకుని చట్టాలను చట్టుబండలు చేసి, ప్రజాధనాన్ని దోచుకున్న వారికి ఫలాన చట్టం అమలు చేయాలని కోరడం లేదా డిమాండ్ చేయడం సరికాదు. అలాంటి అర్హత వారికి ఎప్పటికీ లేదు. అందుకే సుప్రీం తీర్పు వచ్చినా ప్రజల్లో ఎక్కడా పెద్దగా స్పందన కానరావడం లేదు. ఇక సుప్రీం తీర్పు అమలు చేయాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం గురించి ఓ విషయం చెప్పుకోవాలి. హైదరాబాద్‌లో ఉమ్మడి ఎపిలో వైఎస్ సిఎంగా ఉన్న సమయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చారు. దీనిపై కోర్టులో నలిగి చివరకు సుప్రీం కోర్టు జర్నలిస్టులకు స్థలం అప్పగించాలని ఆదేశించింది. సుప్రీం చీఫ్ జస్టిస్ ఇచ్చిన ఆదేశాన్ని కూడా ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆనాడు సుప్రీం తీర్పును పట్టించుకోని, అమలు చేయని పాలకులు బిఆర్ఎస్ నేతలు. తీర్పులను పట్టించుకోని వీరు పాలనకు అనర్హులు. చట్టాలను ఉల్లంఘించడం, వాటిని అమలు చేయకపోవడం, పూర్తిగా అవినీతిలో కూరుకు పోవడం,కుటుంబ సభ్యులకే పదవులు కట్టబెట్టుకోవడం వంటి అనేక అరచకాలకు పాల్పడ్డవారు పాలకులుగా అనర్హులు. అలాంటి వారు సుప్రీం తీర్పు అమలుచేయాలని కోరడంలో అర్హత లేదు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ఉప ఎన్నికలు వస్తే గెలుపు తమదే అన్న ధీమాతో బిఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించి ఉంటుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే ఉప ఎన్నికలు వస్తే ఇబ్బంది ఉంటుంది. అందుకే ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేసుకుంటున్నారు. నిజానికి పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం లేకపోతే ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీలో కాకుండా అధికారంలో ఉన్న పార్టీలో ఉంటారు. బిఆర్ఎస్ నుంచి ఏడాది క్రితమే మరో పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేవారు. ఇప్పటకే ఓ 20 మంది గోడదూకేవారు. ఈ నేపథ్యంలో ఎన్నికైన సభ్యులు చేజారి పోకుండా కాపాడు కోవడంతో పాటు, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని పార్టీ శ్రేణుల్లో నమ్మకం కల్పించేం దుకు బీఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. అందుకే ఉప ఎన్నికలు రావాలని కోరుకుంటోంది. ఈ కారణంగానే మూడు నెలల తర్వాత ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆ పార్టీ ప్రచారం చేసుకుంటోంది. నిజానికి ఒకప్పుడు చట్ట సభల స్పీకర్లు పార్టీలకు అతీతంగా, న్యాయబద్ధంగా నడుచుకొనేవారు. వారి నిర్ణయాలు పార్టీలకు అతీతంగా చట్టబద్ధంగా ఉండేవి. కాలక్రమంలో స్పీకర్లు చట్టసభల్లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల ప్రయోజనాలకు అనుగుణంగా స్పీకర్లు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. గత బిఆర్ఎప్ ప్రభుత్వ హయాంలో నాటి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇలాగే వ్యవహరించారు. పార్టీ ఆదేశాల మేరకు నడుచుకున్నారు. ఆనాడు లేని నిబంధనల గురించి ఇవాల బిఆర్ఎస్ వాదిస్తోంది. నిజానికి సభలో అసలు చర్చకే ప్రాధాన్యం లేకుండా పోయింది. కేవలం ఇప్పుడే మళ్లీ అసెంబ్లీలో చర్చలు సాగుతున్నాయి. స్పీకర్లు సరైన నిర్ణయం తీసుకోక పోవడం వల్లనే స్పీకర్ల అధికారాల్లో జోక్యం చేసుకొవాలని సుప్రీం గడప తొక్కుతున్నారు. సర్వోన్నత న్యాయస్థానానికి సైతం పరిమితులు ఉన్నందున వివాదాలు సత్వరం పరిష్కారం కావడం లేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందని బీఆర్ఎస్ ఆశించింది. అప్పటికే పార్టీ ఫిరాయించిన వారిపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకుంటుందని బలంగా చెప్పడం ద్వారా మరికొందరు పార్టీ ఫిరాయించకుండా బీఆర్ఎస్ అడ్డుకోగలిగింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ఆ పార్టీకి ఆశాభంగం కలిగించింది. ఫిరాయింపుల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించింది. ఈ గడువుకు లోబడి స్పీకర్ నిర్ణయం తీసుకోని పక్షంలో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలన్నా, చట్టసభలు-న్యాయ వ్యవస్థ మధ్య ఘర్షణ తలెత్తరాదన్నా నిర్ణయాలు తీసుకోవడంలో స్పీకర్‌కు పార్లమెంటు గడువు విధించాలని సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో పేర్కొంది. స్పీకర్ వద్ద వివాదాలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండడం సరికాదు. ఫిరాయింపుల నిరోధక చట్టం అపహాస్యం కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలి. పాలకులుగా ఏ పార్టీ వారు ఉన్నా చట్టాలు సక్రమంగా అమలు కావాలి. అధికార పార్టీ ప్రయోజనాలు కాపాడటానికి స్పీకర్లు ప్రాధాన్యం ఇస్తున్నందున సమస్యలు వస్తున్నాయి. సకాలంలో నిర్ణయాలు వెలువడటం లేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన కొంత మంది ఎమ్మెల్యేలను నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఇలా చేయడం అనైతికం, అక్రమం అని టీఆర్ఎస్ అధినేతగా ఉన్న కేసీఆర్ ఆక్రోశించారు. ఒక పార్టీ తరఫున గెలిచిన వారిని మరో పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక,ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ కూడా కాంగ్రెస్-తెలుగుదేశం -కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యులను తమ పార్టీలో కలుపుకొన్నారు. అప్పట్లో శాసనసభలో కేసీఆర్‌కు బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నందున భయంతో వీరిని చేర్చుకున్నారు. అయినా ఆనాడు తప్పని వాదించిన కెసిఆర్ తరవాత అదే పద్దతిలో వెళ్లడం ముమ్మాటికీ తప్పుగానే భావించాలి. రెండోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా సభలో సొంతంగా కావల్సినంత మెజారిటీ ఉన్నా కాంగ్రెస్, తెలుగుదేశం సభ్యులను చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా లభించకుండా చేశారు. నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చిన కేసీఆర్ చర్యను అంతా ఆక్షేపించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమైంది. అప్పట్లో తన చర్యను సమర్థించుకున్న బిఆర్ఎస్‌కు ఇవాళ కాంగ్రెస్ చర్యలు వ్యతిరేకించడం సరికాదు. అందువల్ల స్పీకర్లు చట్టబద్దంగా వ్యవహరించాలి. పాలకులు చట్టబద్దంగా నడుచుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యం బలపడు తుంది.

# సరిహద్దుల్లో చైనా ఆక్రమణలు

- రాహుల్ వ్యాఖ్యలపై సుప్రీం ఘాటు హెచ్చరిక
- ఆధారాలు ఉన్నాయా అంటూ ప్రశ్నలు



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 4:** సుప్రీంకోర్టు సోమవారం రాహుల్ గాంధీకి గట్టి హెచ్చరికలు జారీ చేసింది. 2020 గల్వాన్ వ్యాలీలో జరిగిన ఘర్షణల గురించి ఆయన చేసిన కామెంట్స్ కారణంగా ఈ హెచ్చరిక చేసింది. రాహుల్, తన భారత్ జోడో యాత్రలో చైనా 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని, ప్రధాని నరేంద్ర మోదీ దాన్ని సరెండర్ చేశారని పేర్కొన్నారు. ఆ మాటలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మసీహ్‌ల బెంచ్ రాహుల్‌ని సీరియస్‌గా ప్రశ్నించింది. 2,000 చదరపు కిలోమీటర్ల భూమిని చైనా తీసుకుందని మీరు ఎలా తెలుసుకున్నారని ప్రశ్నించింది? మీరు నిజమైన భారతీయులైతే అలా మాట్లాడరు కాదా అని జస్టిస్ దత్తా అడిగారు. మీరు అక్కడ ఉన్నారని, మీ దగ్గర ఏమైనా నమ్మదగిన ఆధారాలు ఉన్నాయా అని అడిగింది. రాహుల్ తరఫున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ వాదించారు. రాహుల్ అలాంటి మాటలు చెప్పకపోతే, ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఎలా ఉంటారని సింఘ్వీ అన్నారు. దీనికి జస్టిస్ దత్తా మరి ఇలాంటివి పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడటం లేదన్నారు. అయినా, ఈ కేసును కొట్టివేయాలన్న రాహుల్ విజ్ఞప్తిపై కోర్టు నోటీసు జారీ చేసింది. ఈ కేసు కొనసాగనుందని చెప్పింది. సింఘ్వీ, ఈ కేసులో కొన్ని తప్పులు జరిగాయని చెప్పారు. పోలీసులు రాహుల్‌కి ముందస్తు విచారణ అవకాశం ఇవ్వకుండానే కేసు నమోదు చేశారని వాదించారు. గతంలో, మే నెలలో అలహాబాద్ హైకోర్టు కూడా రాహుల్ పిటిషన్‌ను తిరస్కరించింది. లక్నోలో ప్రత్యేక కోర్టు రాహుల్‌కు ఫిబ్రవరిలో సమన్స్ జారీ చేసి, ఆయనపై విచారణకు ఆదేశించింది. హైకోర్టు జడ్జి సుభాష్.. స్వేచ్ఛగా మాట్లాడే హక్కు అంటే సైన్యాన్ని అవమానించేలా మాట్లాడే హక్కు కాదని పేర్కొన్నారు. ఈ కేసు మొదట 2022 డిసెంబర్‌లో ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో బయటకొచ్చింది. రాహుల్ గాంధీ సైన్యం గురించి అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని ఆయన ఆరోపించారు. రాహుల్ మాత్రం ఈ ఆరోపణలు రాజకీయంగా ప్రేరేపితమని చెప్పారు. రాహుల్ ఈ విషయాన్ని పలుమార్లు పునరావృతం చేశారు. 2023 జనవరిలో జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో కూడా, చైనా మన భూమిని ఆక్రమించిందన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని ఖండించింది.

# తిరుమల భద్రతకు టీటీడీ పెద్దపీట

**ఆధార్ వివరాలు తీసుకోమంటే విమర్శలా**

**భూమన వ్యాఖ్యలపై మండిపడ్డ భాను ప్రకాశ్**



**తిరుమల, ఆగస్ట్ 4 :** టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలపై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి స్పందించారు. తిరుమలలో ఏదో జరిగిపోతుందని భూమన కరుణాకర్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం తిరుమలలో భానుప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తిరుమలలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాల హెచ్చరికలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మూడంచెల భద్రతలో భాగంగా శ్రీవారి ఆలయం, భక్తులకు టీటీడీ భద్రత కల్పిస్తోందని భానుప్రకాష్ రెడ్డి ఉద్ఘాటించారు. భక్తుల భద్రత కోసమే మఠాలకు నోటీసులు ఇచ్చామని భానుప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. స్వామి వారికి నిత్య కైంకర్యాలు చేస్తున్న మఠాలు, పీఠాధిపతులంటే టీటీడీకి చాలా గౌరవం ఉందని ఉద్ఘాటించారు. మఠాల్లోనూ భక్తుల ఆధార్ వివరాలు తీసుకొని వసతులు కల్పించాలని నోటీసులు ఇచ్చామని గుర్తుచేశారు. తిరుమలలో భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయాలని సూచించామని పేర్కొన్నారు. వివరాలు తీసుకోవాలంటే.. హిందూధర్మం, మఠాలపై దాడి అని భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడతారా.. అని ప్రశ్నించారు. తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చింది వైసీపీయేనని భానుప్రకాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే ఏఐ టెక్నాలజీని వినియోగించి భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించడం సాధ్యం కాదంటూ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఖండించారు. టెక్నాలజీపై అవగాహన లేకుండా ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించే అంశంపై అధ్యయనం చేసేందుకు గూగుల్, టీసీఎస్ సంస్థలు ముందుకు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఈ సంస్థలు టీటీడీకి ఉచితంగా సేవలు అందిస్తున్నాయని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. దాతల సహాయంతో చేస్తున్న పనిని కూడా వృథా అనడాన్ని ఎల్వీ సుబ్రహ్మణ్యం విజ్ఞతికే వదిలేస్తున్నానని హితవు పలికారు. శ్రీవారి దర్శనం కోసం భక్తులు రోజుల తరబడి క్యూ లైన్లలో పడిగాపులు ఉండటం మంచిదా..? అని ప్రశ్నించారు. ప్రపంచం మొత్తం ఏఐ టెక్నాలజీని వినియోగస్తోందని గుర్తు చేశారు. భక్తుల ఇబ్బందులు తొలగించడానికే ఏఐ టెక్నాలజీని వినియోగించాలని టీటీడీ బోర్డు తీర్మానం చేసిందని..ఇందులో ఎలాంటి తప్పు లేదని నాయుడు పేర్కొన్నారు.

# మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

**మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరిక**



**వాషింగ్టన్,ఆగస్ట్ 4 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. ఇటీవల భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన ట్రంప్.. తాజాగా మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. ఇప్పటికే భారత్‌పై విధించిన 25 శాతం ప్రతీకార సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారత్ భారీగా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ చమురును మళ్లీ విక్రయిస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో చమురు విక్రయించి భారత్ లాభం గడిస్తోందంటూ ఆక్షేపించారు. భారత్ పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేయడం వల్ల రష్యాకు భారీగా ఆర్థిక వనరులు చేకూరుతున్నాయని, అందుకే ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపడం లేదని విమర్శించారు. ఈ మేరకు ఆయన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. 'రష్యాతో యుద్ధం వల్ల ఉక్రెయిన్‌లో ఎంత మంది ప్రాణాలు కోల్పోతున్నారో వాళ్లకు అవసరం లేదు. అందుకే భారత్‌పై సుంకాలను మరింత పెంచబోతున్నామని ట్రంప్ పేర్కొన్నారు.

# రూ.7.08లక్షల కోట్ల జీఎస్టీ పన్ను ఎగవేత

**కేంద్రమంత్రి పంకజ్ చౌదరి వెల్లడి**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 4:** 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల్లో దాదాపు రూ. 7.08లక్షల కోట్ల పన్ను ఎగవేతను కేంద్ర జీఎస్టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారు. ఇందులో దాదాపు రూ. 1.79లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసాలు ఉన్నాయని కేంద్రం తెలిపింది. ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో వివరాలను వెల్లడించారు. డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ. 2.23 లక్షలకోట్లకు పైగా జీఎస్టీ ఎగవేతను సీజీఎస్‌టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారని, 2025 ఆర్థిక సంవత్సరంలో 30,056 జీఎస్టీ ఎగవేత కేసులను గుర్తించినట్లు- ప్రభుత్వం లోక్‌సభకు తెలిపింది. ఇందులో సగానికిపైగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు సంబంధించినవే ఉన్నాయని పేర్కొంది.

# జార్ఖండ్ మాజీ సీఎం శిబూసోరెన్ కన్నుమూత

- ఎక్స్ వేదికగా సీఎం హేమంత్ వెల్లడి
- రాష్ట్రపతి, ప్రధాని సంతాపం
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతి



**రాంచి, ఆగస్ట్ 4:** జార్ఖండ్ మాజీ సీఎం శిబూసోరెన్ (81) కన్నుమూశారు. మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ ఢిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మన ప్రియనేత దిషోమ్ గురూజీ మనల్ని విడిచివెళ్లిపోయారు. నాకు సర్వం కోల్పోయినట్టుగా ఉంది' అని ఉద్వేగపూరితంగా రాసుకొచ్చారు. ప్రస్తుతం బిహార్‌లో భాగమైన రామ్‌గఢ్ జిల్లాలో శిబూసోరెన్ జన్మించారు. ఆయన సతీమణి పేరు రూపీ సోరెన్. ఆయనకు నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు హేమంత్, బసంత్, దుర్గా సోరెన్. కుమార్తె పేరు అంజలి. 2009లో దుర్గా సోరెన్ మృతి చెందారు. బసంత్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. సంతాల్ కమ్యూనిటీకి చెందిన శిబు సోరెన్.. వామపక్ష నేత ఏకే రాయ్, కుర్మి మహతో బినోద్ బిహారీ మహతోతో కలిసి 1972లో ఝార్ఖండ్ ముక్తి మోర్చాను ఏర్పాటు చేశారు. తర్వాత ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన పోరాటంలో కీలక నేతగా ఎదిగారు. ఆ పోరాట ఫలితంగా 2000లో ఝార్ఖండ్ రాష్ట్రంగా ఏర్పడింది. 2005లో ఆయన తొలిసారి సీఎం అయ్యారు. ఆయన మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ.. ఒక్కసారి కూడా పూర్తికాలం పదవిని నిర్వహించలేక పోయారు. 2004లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించినా.. అక్కడా అదే పరిస్థితి. 1974 నాటి కేసు కారణంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. తన మాజీ కార్యదర్శి హత్య కేసులో దోషిగా తేలడంతో మరోసారి కేంద్రమంత్రి పదవిని కోల్పోయారు. ఒక హత్యకేసులో కేంద్రమంత్రి దోషిగా తేలడం అదే తొలిసారి. అయితే ఢిల్లీ హైకోర్టు తర్వాత ఆయన్ను నిర్దోషిగా తేల్చింది. శిబూ సోరెన్‌కు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఆయన ఎనిమిది సార్లు లోక్‌సభ, రెండు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలియజేశారు. శిబూసోరెన్‌జీ అట్టడుగు స్థాయి నుంచి ప్రజాజీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. గిరిజనులు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం కృషి చేశారు. ఆయన మరణం బాధాకరం. ఇప్పుడు ఆయన కుటు-ంబం, అభిమానుల గురించే నా ఆలోచనంతా. ఇప్పటికే హేమంత్ సోరెన్‌జీతో మాట్లాడాను. ఓం శాంతి అని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.. శిబూ సోరెన్ ఈరోజు ఉదయం 8:56 గంటలకు మరణించినట్లు- ప్రకటించారు. మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న సోరెన్‌కు నెలన్నర క్రితం స్ట్రోక్ వచ్చింది. ఆయన దాదాపు నెల రోజులుగా లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లో ఉన్నారు. వైద్యుల బృందం ఐసీయూలో నిరంతరం ఆయన్ని పర్యవేక్షించింది. కానీ చివరికి ఆయన్ని కాపాడలేకపోయారు.

**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ సంతాపం**

జార్ఖండ్ ముక్తి మోర్చా అధినేత, జార్ఖండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం వ్యక్తంచేశారు. ఆయన మరణం జార్ఖండ్, తెలంగాణ వంటి దేశ ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు, జాతీయ ఫెడరల్ స్ఫూర్తికి, ఆదివాసీ సమాజానికి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా శిబూ సోరెన్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి వారందించిన సహకారాన్ని స్మరించుకున్నారు. దేశ ఫెడరల్ స్ఫూర్తిని ప్రతిఫలించే దిశగా, శిబూ సోరెన్ చేపట్టిన జార్ఖండ్ స్వరాష్ట్ర ఏర్పాటు ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి స్ఫూర్తి నింపిందన్నారు. సోరెన్ మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం తనకు తీవ్ర బాధను కలిగించిందన్నారు. శిబు సోరెన్ మరణం కేవలం వ్యక్తిగతంగానే కాకుండా.. న్యాయం, గుర్తింపు, అచంచలమైన నిబద్ధత కలిగిన శకానికి ముగింపు. గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారానికి పోరాడిన యోధుడు సోరెన్ అని చెప్పారు. తెలంగాణ ఉద్యమ గందరగోళ పరిస్థితుల్లో సోరెన్ తమకు అండగా నిలిచారని చెప్పారు.

# ఆదాయమే కాదు.. ప్రజారోగ్యం ముఖ్యం

మొదటి పేజీ తరువాయి

ఆబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు- సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్దతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో...అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు.

పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని... ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ- డిస్టిల్డ్ లిక్కర్ ( ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు తెలిపారు.



## సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి

**ఒక పరిశ్రమ వేస్ట్..మరో పరిశ్రమకు ముడిసరుకు**

**విజన్, పీపుల్, నేచర్, -టెక్నాలజీలకు ప్రాధాన్యం**

**అభివృద్ధి సూచికలపై సెం చంద్రబాబు సమీక్ష**

**అమరావతి :** ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరకు అయ్యేలా సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలని సిఎం చంద్రబాబు సూచించారు. అత్యుత్తమ సాంకేతికతను పాలనకు అనుసంధానించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఉత్పత్తులకు విలువ జోడింపు కీలకమన్న సీఎం.. దాని ద్వారానే రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. విజన్, పీపుల్, నేచర్, -టెక్నాలజీలకు ప్రాధాన్యమిస్తూ చేసే పాలనతో అత్యుత్తమ ఫలితాలు వస్తాయని సీఎం చంద్రబాబు అన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవా లని అధికారులకు ఆయన సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, అభివృద్ధి సూచికలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు ముఖ్యమని సీఎం అన్నారు. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలని.. కనీస అవసరాలు అందించాలని దిశానిర్దేశం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ.3,47,871 సాధించాలని, దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం లక్ష్యంగా పెట్టు-కోవాలన్నారు. ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ ఉండాలన్నారు. పథకాలతో పాటు-వారి ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మైనింగ్, వ్యవసాయ ఉత్పత్తుల్లో జీవీఏ ప్రధాన అంశమన్నారు. జీఎస్డీపీ వృద్ధి చెందితేనే ప్రజలకు మరింత సంక్షేమం, అభివృద్ధి అందించగలమని చెప్పారు. అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఏపీ తయారు కావాలని సీఎం ఆకాంక్షించారు.

## రాజకీయాల్లో లోపించిన విలువలు

**గాంధీజీ ఆశయాలకు కట్టుబడ్డ మండలి**

**తజయంతి ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు**

**అమరావతి :** ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు చూశానని.. కానీ ప్రస్తుతం రాజకీయాలు చూస్తుంటే బాధేస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం విజయవాడలో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లైట్ హౌస్ ఇన్ ది స్ట్రామ్ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దివి సీమ గాంధీగా మండల వెంకట కృష్ణారావు ప్రజల గుండెల్లో ఉండిపోయారన్నారు. మండల వెంకట కృష్ణారావుతో కలిసి తాను ఎమ్మెల్యేగా పని చేశానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. గాంధీజీ ఆశయాలను తూచా తప్పకుండా ఆచరించిన వ్యక్తి మండల కృష్ణారావు అని ఆయన పేర్కొన్నారు. ఎందరో మహానుభావులకు నిలయం కృష్ణాజిల్లా అని చెప్పారు. సమాజానికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా తనకు వచ్చిన ఇబ్బందిగా భావించి పని చేసిన వ్యక్తి మండలి వెంకట కృష్ణారావు అని తెలిపారు. విద్య శాఖ మంత్రిగా పని చేసే సమయంలో.. అనేక సంస్కరణలకు మండలి కృష్ణారావు ఆద్యుడని పేర్కొన్నారు. తెలుగు భాషా సంస్కృతికి పని చేసిన వ్యక్తి ఆయన అని చెప్పారు. ప్రపంచ తెలుగు మహాసభలను తెలుగు వారికి పరిచయం చేసిన వ్యక్తి కూడా మండల కృష్ణారావేనని



పేర్కొన్నారు. మండల కృష్ణారావు లక్షణాలు కుమారుడు మండల బుద్ధ ప్రసాద్‌కి కూడా వచ్చాయని ప్రశంసించారు. దేశంలో కుటుంబ వ్యవస్థ ఉన్న ఏకైక దేశం భారత్ అని అన్నారు. అమెరికాలో తెలుగు వారి తలసరి ఆదాయం ఆ దేశం కంటే ఎక్కువ వస్తుందని చెప్పారు. అమెరికాలో ఇండియన్స్‌కి ఉద్యోగాలు ఇవ్వొద్దంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాత్కాలింగా చెప్పినా.. మనం లేకపోతే వాళ్లకి పనులు జరగవని వివరించారు. మన అవసరాలు వాళ్లకు ఉన్నాయి ఇవి మర్చిపోతు న్నారన్నారు. ఒకప్పుడు బిల్ గేట్స్ ఒక మాట అన్నారు... ప్రభుత్వం ఆంక్షలు పెడితే తాను ఇండియా వెళ్లి కంపెనీ పెడతానని చెప్పి.. హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ కంపెనీ స్థాపించారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

# తిరుమల భద్రతకు టీటీడీ పెద్దపీట

**తిరుమల:** టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలపై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి స్పందించారు. తిరుమలలో ఏదో జరిగిపోతుందని భూమన కరుణాకర్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం తిరుమలలో భానుప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తిరుమలలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాల హెచ్చరికలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మూడంచెల భద్రతలో భాగంగా శ్రీవారి ఆలయం, భక్తులకు టీటీడీ భద్రత కల్పిస్తోందని భానుప్రకాష్ రెడ్డి ఉద్ఘాటించారు. భక్తుల భద్రత కోసమే మఠాలకు నోటీసులు ఇచ్చామని భానుప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. స్వామి వారికి నిత్య కైంకర్యాలు చేస్తున్న మఠాలు, పీఠాధిపతులంటే టీటీడీకి చాలా గౌరవం ఉందని ఉద్ఘాటించారు. మఠాల్లోనూ భక్తుల ఆధార్ వివరాలు తీసుకొని వసతులు కల్పించాలని నోటీసులు ఇచ్చామని గుర్తుచేశారు. తిరుమలలో భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయాలని సూచించామని పేర్కొన్నారు. వివరాలు తీసుకోవాలంటే.. హిందూధర్మం, మఠాలపై దాడి అని భూమన కరుణాకర్



రెడ్డి మాట్లాడతారా.. అని ప్రశ్నించారు. తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చింది వైసీపీయేనని భానుప్రకాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే ఏఐ టెక్నాలజీని వినియోగించి భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించడం సాధ్యం కాదంటూ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఖండించారు. టె-క్నాలజీపై అవగాహన లేకుండా ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించే అంశంపై అధ్యయనం చేసేందుకు గూగుల్, టీసీఎస్ సంస్థలు ముందుకు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఈ సంస్థలు టీటీడీకి ఉచితంగా సేవలు అందిస్తున్నాయని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. దాతల సహాయంతో చేస్తున్న పనిని కూడా వృథా అనడాన్ని ఎల్వీ సుబ్రహ్మణ్యం విజ్ఞతికే వదిలేస్తున్నానని హితవు పలికారు. శ్రీవారి దర్శనం కోసం భక్తులు రోజుల తరబడి క్యూ లైనల్లో పడిగాపులు ఉండటం మంచిదా..? అని ప్రశ్నించారు. ప్రపంచం మె-ుత్తం ఏఐ టెక్నాలజీని వినియోగస్తోందని గుర్తు చేశారు. భక్తుల ఇబ్బందులు తొలగించడానికే ఏఐ టెక్నాలజీని వినియోగించాలని టీటీడీ బోర్డు తీర్మానం చేసిందని..ఇందులో ఎలాంటి తప్పు లేదని నాయుడు పేర్కొన్నారు.



## పీజీ వైద్య కోర్సుల్లో ప్రభుత్వ కోటా

అమరావతి : 2025-26 విద్యా సంవత్సరానికి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పి.జి) వైద్య విద్య కోర్సుల ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యుల రిజర్వేషన్ కోటాను రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించింది. ఈ విషయంలో వైద్యారోగ్య శాఖ ప్రతిపాదనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదించారు. 2028-29 సంవత్సరంలో ప్రభుత్వాసుపత్రుల్లో క్లినికల్,నాన్ -క్లినికల్ స్పెషలిస్టుల అవసరాలను మదింపు చేసి ప్రభుత్వం రిజర్వేషన్ కోటాపై నిర్ణయం తీసుకొంది. దీంతో పాటు- ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పి హెచ్ సీ లు ) పనిచేసే వైద్యుల ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని రిజర్వేషన్ కోటా విషయంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వైద్యరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ తెలిపారు. 2025-26 సంవత్సరంలో జరిగే పి. జి. వైద్య విద్య కోర్సుల్లో జరిగే ప్రవేశాలల్లో 7 క్లినికల్ సబ్జెక్టుల్లో ప్రభుత్వ పిహెచ్ సీ వైద్యులకు 15శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పిడియాట్రిక్స్, గైనకాలజీ, ఎనస్తీషియా, ఎమర్జెన్సీ మెడిసిన్ మరియు రైడియాలజీ కోర్సుల్లో ఈ మేరకు రిజర్వేషన్ కల్పించారు. మొత్తం 17 కోర్సుల్లో పి. జి ప్రవేశాలు జరుగుతాయి. ప్రవేశాలు జరిగే మొత్తం 9నాన్ - క్లినికల్ కోర్సులో 30 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విభాగాలు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, బయో కెమిస్ట్రీ, ఏనాటమీ, ఫిజీయాలజీ, ఫారెన్సిక్ మెడిసిన్, మైక్రోయ్బాలజీ, పాథాలజీ, సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్. 1144 ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే 2288 వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ పై నిర్ణయం తీసుకున్నామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మంత్రిత్వ శాఖ కార్యదర్శి తో కూడిన ఆరుగురు ఉన్నతాధికారుల కమిటీ- 2028-29 సంవత్సరంలో స్పెషలిస్ట్ ల అవసరం పై మదింపు చేసి వివిధ విభాగాల్లో అవసరాలను గుర్తిస్తూ నివేదిక ఇచ్చిందని మంత్రి వివరించారు. ఉన్నత విద్య పొందాలనే ప్రభుత్వ వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని అవసరాల కంటే ఎక్కువగా ప్రభుత్వ వైద్యులకు పి.జి కోర్సుల్లో రిజర్వేషన్లు కల్పించాలని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రవేటు- వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా కింద లభించే 50శాతం పి.జి కోర్సుల్లో ప్రభుత్వం నిర్ణయించిన రిజర్వేషన్ కోటా మేరకు ప్రభుత్వ వైద్యులకు ప్రవేశాలు లభిస్తాయి. 15 శాతం రిజర్వేషన్ ప్రకారం 7 క్లినికల్ విభాగాల్లో 154 సీట్లు-, 9 నాన్ -క్లినికల్ విభాగాల్లో 30???రిజర్వేషన్ మేరకు 118 సీట్లు- ప్రభుత్వ వైద్యులకు అందుబాటు-లో ఉంటాయి. ఈ విధంగా మొత్తం 272 సీట్లను ప్రభుత్వం పీ హెచ్ సి వైద్యులకుకేటాయించింది. 2024-25 విద్యా సంవత్సరంలో జరిగిన పిజి వైద్య విద్య ప్రవేశాల్లో 312 మంది ప్రభుత్వ వైద్యులు ప్రవేశాలు పొందారు. ప్రభుత్వ వైద్యుల డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. గతానికి భిన్నంగా మూడవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయ్యేవరకు పజి కోర్సుల్లో ప్రభుత్వ వైద్యులకు ప్రవేశాలను కల్పించాలన్న డిమాండ్ కు ప్రభుత్వం అంగీకరించింది. ఇప్పటి వరకు.. రెండవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయిన తరువాత ప్రభుత్వ వైద్యులకు కేటాయించిన సీట్లలో మిగిలిన సీట్లను ఇతరులకు కేటాయించేవారు. ఈ సంవత్సరం జరిగే ప్రవేశాల్లో.. మూడవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయిన తరువాత మిగిలిన సీట్లను ఇతరులకు కేటాయిస్తామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రభుత్వ పిహెచ్ సి ల్లో 3 సంవత్సరాల సర్వీసు చేసిన వైద్యులు పిజి కోర్సుల్లో రిజర్వేషన్ కోటాలో ప్రవేశాలు పొందేందుకు అర్హులు.

## కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ సక్సెస్

**చిత్తూరు :** కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ సక్సెస్ అయ్యిందని ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఆపరేషన్ కుంకీతో సరిహద్దు ప్రాంత రైతులకి భరోసా అని అన్నారు. పంటల్ని ధ్వంసం చేస్తున్న ఏనుగుల్ని.. కుంకీలు దారి మళ్లించాయి.. తొలి ఆపరేషన్ విజయవంతం చేసిన అటవీ శాఖ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలి వద్ద మామిడి తోటలను ధ్వంసం చేస్తున్న అటవీ ఏనుగుల గుంపుని కుంకీలు విజయవంతంగా దారి మళ్లించి అడవిలోకి తరిమికొట్టినట్టు- అటవీ శాఖ అధికారులు తెలిపారు. కృష్ణ, జయంత్, వినాయక అనే కుంకీలు ఆ ఆపరేషన్ లో పాల్గొని అడవి ఏనుగులను పంటల వైపు రాకుండా అడ్డుకుని తిరిగి అడవిలోకి మళ్లించాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కొనసాగిన ఈ ఆపరేషన్ లో కర్ణాటక నుంచి తీసుకువచ్చిన కృష్ణ అనే కుంకీ ఏనుగు చాలా చురుకుగా పాల్గొన్నట్టు- అటవీ అధికారులు తెలియజేశారు. మొగిలి ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉన్న సమాచారంతో అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన అనంతరం రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్ విజయవంతంగా చేపట్టడం ఆనందాన్నిచ్చింది. ఏనుగుల సంచారంతో ఇబ్బందులు పడుతున్న సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏనుగుల గుంపు నుంచి పంటలను, ప్రజల ప్రాణాలు కాపాడే దిశగా ప్రణాళికాబద్ధంగా పని చేస్తుంది అనడానికి కుంకీలతో చేపట్టిన ఆపరేషన్ తొలి అడుగు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న అటవీ అధికారులకు, మావటిలు, కావడిలకు అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే అడిగిన వెంటనే కుంకీ ఏనుగులు రాష్ట్రానికి ఇచ్చి సహకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకి, ఆ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖంద్రేకి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారని తెలిపారు.

## ఆదోని మున్సిపల్ హైస్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు

**కర్నూలు :** కర్నూలు జిల్లా ఆదోనిలోని నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టిన విషయం తెలిసి చాలా ఆనందించానని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 1,725 మంది విద్యార్థులున్న ఆ స్కూల్‌లో ఈ ఏడాది అన్ని తరగతుల్లో 400 మందికిపైగా కొత్త విద్యార్థులు చేరడం ప్రభుత్వ విద్య పట్ల ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు. నో అడ్మిషన్ బోర్డు పెట్టి, అడ్మిషన్స్ అయి-పోయాయని తల్లిదండ్రులకు నచ్చచెబుతున్నా.. తమ పిల్లాడు ఒక్కడిని చేర్చుకోండి సార్ అని బతిమాలుతుంటే కాదనలేకపోతున్నామంటు-న్న హెడ్‌మాస్టర్ ఫయాజుద్దీన్, టీ-చర్లు, సిబ్బందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి స్కూల్‌లో ఇలాగే నో అడ్మిషన్ బోర్డులు కనిపించాలి. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కల్పించిన ఉపాధ్యాయులే ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌ను తీర్చిదిద్దే రథసారథులు'అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.



# మెగా ఇంటి కోడలు ఉపాసనకు కీలక పదవి

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● సంతోషం వ్యక్తం చేసిన ఉపాసన

**శేరిలింగంపల్లి, ఆగస్టు 4 సమయం న్యూస్:** మెగా ఇంటి కోడలు.. రాం చరణ్ సతీమణికి తెలంగాణ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ముఖ్యమంత్రి రేవంత్ తనకు అప్పగించిన బాధ్యతల పట్ల ఉపాసన సంతోషం వ్యక్తం చేశారు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి చేసే లక్ష్యంతో కాంగ్రెస్ సర్కార్ 'స్పోర్ట్స్ పాలసీ 2025'ను తీసుకొచ్చిన రేవంత్ ప్రభుత్వం తాజాగా 'స్పోర్ట్స్ హబ్ ఆఫ్ తెలంగాణ'ను ఏర్పాటు చేసింది. ఈ సంస్థకు చైర్మన్‌గా సంజీవ్ గోయెంకాను నియమించింది. మెగా కోడలు ఉపాసన కామినేనిని కో చైర్మన్‌గా నియమించింది. తెలంగాణ ప్రభుత్వం తాజాగా ఉపాసనకు బాధ్యతలు కేటాయిస్తూ అధికారికంగా ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ బాధ్యతల కేటాయింపు పైన ఉపాసన స్పందించారు. స్పోర్ట్స్ హబ్ ఆఫ్ తెలంగాణకు తనను కో చైర్మన్‌గా నియమించటంపై ఉపాసన సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఈ నియామకం తనకు ఎంతో గౌరవాన్ని ఇచ్చిందని చెప్పుకొచ్చారు. తనకు సంజీవ్ గోయెంకాతో కలిసి పనిచేసే అవకాశం రావటం మరింత గౌరవంగా భావిస్తున్నట్లు ఉపాసన పేర్కొన్నారు.బోర్డు సభ్యులుగా సన్ టీవీ నెట్‌వర్క్, సన్ రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్య మారన్, ప్రముఖ క్రికెటర్ కపిల్ దేవ్, పుల్లెల గోపీచంద్, భూటియా, అభినవ్ బింద్రా, రవికాంత్ రెడ్డి తదితరులను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. క్రీడల్లో తెలంగాణను దేశానికి రోల్ మాడల్‌గా నిలపాలన్న సంకల్పంతో క్రీడా విధానం తెచ్చామని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు..

# సైబరాబాద్ పోలీసులు తెలంగాణ స్టేట్ 2వ పోలీస్ డ్యూటీ మీట్ 2025లో ప్రకాశిస్తారు

**శేరిలింగంపల్లి, ఆగస్టు 4 (సమయం న్యూస్):** పోలీసు కమిషనర్, సైబరాబాద్ అవినాష్ మొహంతి జెటి సిపి ట్రాఫిక్ సైబరాబాద్ సిపి ఆఫీస్ ఆడిటోరియంలో సోమవారం జరిగిన విజేతలు, కోచ్‌లు, సలహాదారులు, పోలీస్ డ్యూటీలో పాల్గొన్న వారందరినీ గజారావు భూపల్, ఐపిఎస్. జూలై 31 నుండి ఆగస్టు 2 వరకు వారంగల్‌లో జరిగిన తెలంగాణ స్టేట్ 2వ పోలీస్ డ్యూటీ మీట్ 2025, సైబరాబాద్ పోలీసు బృందం అద్భుతమైన ప్రదర్శనను చూసింది. అసాధారణమైన వృత్తి నైపుణ్యం, సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ, ఈ బృందం మొత్తం 17 పతకాలను పొందింది, ఇందులో 6 బంగారం, 7 వెండి, 4 కాంస్య పతకాలు ఉన్నాయి, ఫోరెన్సిక్స్, లా, వీడియోగ్రఫీ, సైబర్ అవగాహన, వ్యతిరేక-విధ్వంసం, డాగ్ స్క్వాడ్ మరియు ఫోటోగ్రఫీతో సహా వివిధ వర్గాలలో. రెగ్యులర్ ప్రాక్టీస్ ఏ రంగంలోనైనా పరిపూర్ణతకు దారితీస్తుందని సిపి నొక్కి చెప్పింది. పోలీసు అధికారులు తమ విధులను బాగా అర్థం చేసుకున్నప్పుడు, వారు వారి నిజమైన నైపుణ్యాలను ప్రదర్శించవచ్చు. అతను ఆరోగ్యకరమైన పోటీ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశాడు, రాత్రిపూట స్థిరమైన ప్రయత్నాలు క్రమంగా మెరుగుదలకు సహాయపడతాయని గుర్తించారు. ఈ సందర్భంగా, సిపి అవినాష్ మొహంతి పతకాలు, నగదు రివార్డులను విజేతలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి క్రైమ్స్ డిసిపి ముథ్యామ్ రెడ్డి, క్రైమ్స్ -1 ఎడిసిపి రామ్ కుమార్, అడ్మిన్ ఎడిసిపి రవిచందన్ రెడ్డి, సిటిసి ఎడిసిపి పూర్ణా చందర్, సిఎస్‌డబ్ల్యు ఎడిసిపి హనుమంత్ రావు, సిటిసి



ఎసిపి గనగరం, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఆడంబరాలు వొద్దు.. ఆదుకోవడమే ముద్దు




● మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ మనుమలను స్ఫూర్తి గా తీసుకోవాలి
● దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**తొగుట ఆగస్టు 4 సమయం న్యూస్:** మండలంలోని ఘనపూ-ర్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ మనుమలు, మనుమరాలు ఎండీ కరీమోద్దీన్, యాసీనుద్దీన్ అయేషా సుల్తానాలు తమ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు బ్యాగులు సమకూర్చగా ఆయనతో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాల్లోకి రాకముందే కేపీఆర్ ట్రస్ట్ ద్వారా పాఠశాలల్లో పుస్తకాలు, బ్యాగ్ లు అందించడం జరిగిందని గుర్తు చేశారు.నేడు ప్రతి ఒక్కరి సంపాదనలో సింహాభాగం విద్య, ఆరోగ్యం కు కేటాయిస్తున్నా నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా విద్య, ఆరోగ్య వ్యవస్థలో మార్పు రావడం లేదన్నారు. ఘనపూర్ లో 10 మందికి పైగా టీచర్లు ఉన్నప్పటికీ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్నారు. ప్రభుత్వం కూడా ప్రైవేట్ కు దీటుగా పాఠశాలలను తీర్చిదిద్దాలి. రాజకీయాలు పక్కన పెట్టి భావి భారత సమాజం కోసం దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్య, వైద్యం వ్యాపారం గా మారిందని వాటిని జాతీయాకరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో ఎవరికి వారు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు.మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ మాట్లాడుతూ జన్మదిన వేడుకల ఖర్చు ను ఇలా పేద విద్యార్థుల సహాయం కోసం మా మనుమలు, మనుమరాళ్లు ఖర్చు చేయడం సంతోషం గా ఉందన్నారూ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, దుబ్బాక పట్టణ అధ్యక్షులు వంశీకృష్ణా గౌడ్, నాయకులు సికిందర్, చిలువేరి మల్లారెడ్డి, బోధనం కనకయ్య, కొమ్ము శరత్, కలీమోద్దీన్, వేల్పుల స్వామి,తదితరులు పాల్గొన్నారు..

# అన్ని వర్గాలకు సమాన న్యాయమే లక్ష్యం

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

**వరంగల్, ఆగస్టు 4 (సమయం న్యూస్):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడమే కొండా దంపతుల లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి గారు తెలిపారు.ఈరోజు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు గారు హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు.ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ కొండా మురళి గారు అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు గారు మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న ప్రజలు ఎవరి వద్దకు వెళ్లి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని, ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం కలిగిందని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి కొండా సురేఖ గారి నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయడమే నా లక్ష్యం అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో బీసీ రిజర్వేషన్లపై తీర్మానం చేసి కేంద్రానికి పంపితే చట్టబద్ధత కల్పించకుండా ప్రజలను మభ్యపెట్టడానికి ధర్నాలు చేస్తున్నారన్నారు బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు బీసీలపై ప్రేమ ఉంటే వెంటనే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి డిమాండ్ చేశారు.





# మహా సంపర్క్ అభ్యాన్ కార్యక్రమం

బిజెపి మండల అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి

**పటాన్ చెరు(జిన్నారం), ఆగస్టు 4, సమయం న్యూస్ బీ:** మండల కేంద్రమైన జిన్నారంలో మహా సంపర్క్ అభ్యాన్ కార్యక్రమం మండల బిజెపి అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన జిన్నారంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ, మిస్ కాల్ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు వంగటి ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పనులను, వివిధ రకాల పథకాలను ప్రజలకు తెలియజేయడం జరిగిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలోని య-ువతకు పెద్దపీట వేస్తూ స్వయం ఉపాధి కార్యక్రమాలకు ఎన్నో రకాల సదుపాయాలను కల్పించారని అన్నారు. రాష్ట్రంలో వార్డు స్థాయి నుండి ఎమ్మెల్యే స్థాయి వరకు బిజెపి నాయకులు అధికారంలో ఉంటేనే తెలంగాణ ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని ప్రజలకు తెలియజేశారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి నాయకులను గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది.

# చర్లపల్లి రైల్వే స్టేషన్‌కి కాంగ్రెస్ శ్రేణులు



**కాప్రా, ఆగస్టు 4:** తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చర్లపల్లి రైల్వేస్టేషన్ నుండి వందలాది కార్యకర్తలు, బిసి నాయకులతో 42% బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరుతున్న సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు కదలిరావాలని ఇంఛార్జ్ పరమేశ్వర్ రెడ్డి పిలుపునివ్వడంతో కాప్రా డివిజన్ కార్పొరేటర్ శ్రీ స్వర్ణరాజ్ శివమణి నేతృత్వంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొబ్బనూరి నాగశేషు , మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , జిల్లా %ూవీజ% డైరెక్టర్ పూర్ణయాదవ్ ,మాజీ కౌన్సిలర్ శ్రీ రాజేందర్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి, బాబురావు, నరేందర్ గౌడ్, జి సత్యనారాయణ, టి శ్రీహరి,శ్రీకాంత్ గౌడ్, ఆరిఫ్, ప్రదీప్, ముర్తూజా, రాజన్, కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి అరుణ్ కిరణ్ , యూత్ నాయకులు ప్రవీణ్, తరుణ్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

# అధికారుల సానుకూల స్పందన



**నేరేడ్మెట్, ఆగస్టు 4 :** అమ్ముగూడ యాప్రాల్ సమాధి స్థలాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫైళ్లపై చర్చించేందుకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ (ఐఏఎస్), జోనల్ కమిషనర్ (నార్త్ జోన్) ఎన్. రవికిరణ్‌లను సోమవారం అమ్ముగూడ, యాప్రాల్ హిందూ సమాధి స్థలాల అధ్యక్షుడు సంగోది పరమేష్ కుమార్ కలిశారు. ఈ సందర్భంగా ఇందిరానగర్ కాలనీ, జెజెఎన్‌సీలో జిం1 కమ్యూనిటీ హాల్‌తో పాటు షెడ్ నిర్మాణానికి కొత్త ప్రతిపాదనను అందించారు. పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ గారి సూచనలు, ఆశీస్సులతో ముందుకు తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. సంబంధిత అధికారులు ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించడమే కాకుండా, పెండింగ్ పనులను కూడా వీలైనంత త్వరగా పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మహేష్ కుమార్ పూజారి, శివకుమార్, వెంకట్ జై సింహా , విశాల్ బీమ్, శ్రీనివాస, సుందర్ రాజ్ తదితరులు ఉన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన సింగరేణి కాలరీస్ అంబులెన్స్ డ్రైవర్



**హనుమకొండ:** హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు అశోక జంక్షన్ పరిసరాల్లో సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సింగరేణి కాలేజిస్కు సంబంధించిన అంబులెన్స్ డ్రైవర్ ని ట్రాఫిక్ పోలీసులు పరీక్ష చేయగా, సదరు అంబులెన్స్ డ్రైవర్ సైతం మద్యం సేవించి వాహనం నడపటం తో ఒక్కసారిగా ట్రాఫిక్ పోలీసులు కంగుతిన్నారు. ప్రమాదం లో వున్న వారిలో చికిత్స కోసం హాస్పటల్ తరలించాల్సిన అంబులెన్సు డ్రైవర్ సూరపాక ప్రశాంత్ మద్యం సేవించి వేగంగా అంబులెన్సు నడపటం ద్వారా ఎన్ని రోడ్డు ప్రమాదాలు జరిగేవోని ఒక్కసారిసారిగా ట్రాఫిక్ పోలీసులు దీనితో అంబులెన్స్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సి. ఐ సీతారెడ్డి తెలిపారు.

# భారీ వర్షానికి జలమయమైన రోడ్లు...

**ఆగిపోయిన వాహనాలు.**





**శేరిలింగంపల్లి ఆగస్టు 4 సమయం న్యూస్ :**గంట క్రితం కురిసిన భారీ వర్షానికి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలో వరదనీరు రోడ్డు మీద ప్రవహించడంతో వాహనదారులకు ఇబ్బంది అవుతుందన్న విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హుటాహుటిన అక్కడకు చేరుకుని జి.ఎచ్.ఎం.సి మన్సూన్ సిబ్బందికి సమాచారం అందించారు, వెంటనే వరదనీటిని క్లియర్ చేసి ట్రాఫిక్ నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రదానరహదారి కావడంతో వాహన దారులకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా వరదనీటిని క్లియర్ చేయడం జరుగుతుందని అన్నారు. అకాల వర్షాలతోఎటువంటి ఇబ్బందులు కలిగిన,ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటివంటి సమస్యలు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు, కార్పోరేటర్లకు కార్యాలయలకు సంప్రదించాలని తెలియ చేశారు.

# తహసిల్దార్ గారు మా గోడు ఆలకించండి..

**జిన్నారం, జంగం పేట్ రైతుల ఆవేదన**

**తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన**

**రైతులు, నాయకులు**



**పటాన్ చెరు(జిన్నారం),ఆగస్టు 4, సమయం న్యూస్ :** తహసిల్దార్ గారు మా మాగోడు ఆలకించండి అని జిన్నారం, జంగంపేట రైతులు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్ కు సోమవారం జిన్నారం బిఆర్ఎస్ నేతలతో కలిసి వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రమైన జిన్నారంలో సర్వే నంబర్ 1 లో, జంగంపేట గ్రామంలోని సర్వేనెంబర్ 376 లో రైతుల నుండి 180 ఎకరాల భూమిని హెచ్ఎండిఏ కు కేటాయించడం జరిగింది. దీనికి పరిహారంగా భూ బాధిత రైతులకు ఎకరాకు 600 గజాల చొప్పున కేటాయిస్తామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట ఇవ్వడం జరిగింది.రైతులకు ఆర్డీవో సమక్షంలో ప్రొసీడింగ్ పత్రాలను కూడా అందజేయడం జరిగింది. రైతులకు పత్రాలు అందజేసి మూడు సంవత్సరాలు కావస్తున్న నేటికీ కూడా హెచ్ఎండిఏ అధికారులు బాధిత రైతులకు పొజిషన్ చూపించలేకపోయారు. దీనితో రైతులు ఎటు పోలేని స్థితిలో మిగిలిపోయారు. అటు వ్యవసాయ భూమి లేక, ఇటు ఇంటి స్థలము లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా భూ బాధిత రైతులకు స్థలాలు చూపించి, ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీటీసీ అంతిరెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రమేష్, నిఖిల్, యాదయ్య, పోచయ్య, దుర్గయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల వరప్రదాయినిగా ముఖ్యమంత్రి సహాయనిధి



**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు,ఆగస్టు 4, సమయం న్యూస్ :** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయినిగా నిలుస్తుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామానికి చెందిన కుమ్మరి బస్వరాజు కుటుంబ సభ్యులకు 2.50 లక్షల ఎల్ఓసిని ఆయన అందజేశారు . బస్వరాజు గత కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొం దుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దం ఖాస్తు చేసుకోగా 2.50 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. 2.50 లక్షలతో మెరుగైన వైద్యం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే గుడి మహిపాల్ రెడ్డి అన్నారు.

## థీమ్ పార్క్ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**పటాన్ చేరు (రామచంద్రాపురం), ఆగస్టు 4, సమయం న్యూస్ :** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం డివిజన్ పరిధిలోగల కాకతీయ నగర్ కాలనీలో ఉన్న సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో హెచ్ఎండిఏ ద్వారా నిర్మిస్తున్న థీమ్ పార్క్ ను సోమవారం స్థానిక కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని హెచ్ఎండిఏ ఏఈఈ రంజిత్ ను ఆదేశించారు. కాలనీలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లైన్ వల్ల రోడ్డు మొత్తం అస్తవ్యస్తంగా మారిందని, నూతన సీసీ రోడ్డు కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఇంజనీరింగ్ విభాగం ఏఈ దివ్య ను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి జలమండలి మేనేజర్ లోకేష్, కాలనీ అధ్యక్షులు అమృత సాగర్, నరేంద్రబాబు, ప్రభాకర్ రెడ్డి, మునీందర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో బూటకపు హామీలు

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి**



**వెల్దుర్తి ఆగస్టు 4, సమయం న్యూస్:**రేవంత్ రెడ్డి అబద్దాల ముఖ్యమంత్రి అని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వెల్దుర్తి మండల కేంద్రంలో జిల్లాబిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం లోఆమె పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న ఎఒక్క హామీని నెరవేర్చలేదని కేవలం స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నారను.అందులో భాగంగానే రైతుబంధు, నవమాత్రంగా కొన్ని ఉద్యోగాలు ఇచ్చారని ఆమె తెలిసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఆడపడుచులకురూ 2500 భూమిలేని రైతులకు 12 వేల రూపాయలు సన్నాళ్లకు బోనస్ లాంటి పథకాలకు ఆదిలోనేప్రభుత్వం మంగళం పాడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా ఇక్కడి ప్రజలతో ఎలాంటి సంబంధం లేని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాదయాత్ర ఎందుకని ఆమె ప్రశ్నించారు.ప్రజా సమస్యలుంటే ప్రభుత్వం ద్వారా ప్రశ్నించాల్సిపోయి పాదయాత్రలు చేయడం సరికాదు అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఆదాయం లేని పరిపాలన దక్షిత లేని ప్రభుత్వం నడుస్తుందన్నారు..రైతు సమస్యలపై ఈనెల ఏడో తేదీన జిల్లా కలెక్టరేట్ ధర్నా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు హరీష్ రావు నిరంజన్ రెడ్డి హాజరుకానున్నారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి జడ్పీ మాజీ చైర్మన్ హేమలత మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి పార్టీ నాయకులు పార్టీ నాయకులు రమేష్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి చంద్ర గౌడ్ మల్లికార్జున్ గౌడ్ పడిజె నర్సింలు అడిగి సాకారం శ్రీనివాస్ గౌడ్ శ్రావణ్ వెన్నెవరం శ్రీనివాస్ రెడ్డి అశోక్ గౌడ్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి



**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**ఆగస్టు 4 , భద్రాద్రి కొత్తగూడెం ( సమయం న్యూస్)** క్రమశిక్షణతో విధులు నిర్వర్తించినప్పుడే గుర్తింపు లభిస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా ఆర్మడ్ రిజర్వు విభాగంలోని అన్ని కార్యాలయాలను సోమవారం ఆయన జిల్లా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎప్పటికప్పుడు పోలీస్ శాఖలో వినియోగించే సాంకేతికతను శిక్షణను నేర్చుకుంటూ ప్రజలకు సేవలు అందించడంలో ముందుండాలని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వంతో పాటు మానసికంగా కూడా దృఢంగా ఉండాలని అందుకుగాను ప్రతిరోజూ వ్యాయామంతో పాటు యోగా ధ్యానం వంటి వాటిని అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. అనంతరం అధికారులు సిబ్బంది యొక్క సమస్యలు తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎంటిఓ సుధాకర్, ఆర్ఐ హెూమ్ గార్డ్స్ నరసింహారావు, ఆర్ఐ అడ్మిన్ లాల్ బాబు, ఆర్ఐ వెల్ఫేర్ కృష్ణారావు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## బోనాల పండుగ మన సంస్కృతికి ప్రతీక

– పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు(రామచంద్రపురం), ఆగస్టు 4, సమయం న్యూస్ :**బోనాల పండుగ మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శ్రావణ మాసం పురస్కరించుకొని భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో గల పోచమ్మ మరియు ఎల్లమ్మ బోనాల ఉత్సవాల కార్యక్రమానికి సోమవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఐలేష్, నర్సింహ, రవీందర్ రెడ్డి, సామ్యూల్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

– తెల్లాపూర్ అంబేద్కర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయం



**పటాన్ చెరు,ఆగస్టు 4, సమయం న్యూస్ :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం లోని తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల అంబేద్కర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. ప్రతిష్టానంతరం కాలనీలోని మహిళలు బోనాలను అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదర్శ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,బాబ్జి,లాచిరాం నాయక్, పావని,ఇంద్రారెడ్డి,మాజీ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు .

## మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కాంగ్రెస్ లో చేరిక





**ఆగస్టు 4 , ఖమ్మం ( సమయం న్యూస్ ) :** గతంలో మధిర నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్య వహించిన ఒకనాటి టిడిపి నాయకులు , నిన్నటి వరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడిగా వ్యవహరించిన కొండ బాల కోటేశ్వరరావు సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాదులోని గాంధీ భవనంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క , పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా ధరించి , పార్టీలో తన చేరికను బహిర్గత పరిచారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూకొండబాల కు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉంది. సర్పంచి స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు సేవలందించిన నేత. స్థానిక సంస్థల నుంచి కార్పొరేషన్ చైర్మన్ వరకు పనిచేసిన ఆయన ప్రజా అవసరాలు, చట్టసభలపై విశేష అవగాహన కలిగి ఉన్నారు.ఇప్పటినుంచి మనమందరం కలిసి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల దాకా చేర్చడంలో కీలక పాత్ర వహిద్దాం. ప్రజల అవసరాలు తీర్చడమే మన లక్ష్యం అని అన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉండాలి

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





**ఆగస్టు 4 , భద్రాద్రి కొత్తగూడెం (సమయం న్యూస్) :** అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉండాలనిపనులు త్వరితగతిన పూర్తిచేయించే బాధ్యత అధికారులదేనని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మూడు మండలాల పరిధిలో అభివృద్ధి పనులకు ఎన్ఆర్ఈజిఎస్, సిఆర్ఆర్, ఎస్సిపి, డిఎంఎఫ్టి, వివిధ సంస్థల సిఎస్ఆర్ నిధులు రూ.665.31కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో పూర్తయిన పనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ఒక్కరోజే 103 పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు జరిగాయని తెలిపారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని సాటివారిగూడెం, చాతకొండ, హమాలీ కాలనీ, సంజయ్ నగర్, అశోక్ నగర్ పంచాయతీల్లో రూ.414.5 కోట్లతో చుంచుపల్లి మండలంలో రూ.64లక్షలు, సుజాతనగర్ మండలంలో రూ.87.37లక్షలతో సిసి రోడ్లు డ్రైన్లు కమ్యూనిటీ హాళ్లు ప్రభుత్వ భవనాలు వాటర్ ట్యాంకుల ప్రారంభోత్సావాలు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు తపిస్తున్నాని ప్రజలకు మౌలిక వసతులు కల్పించేవరకు విశ్రమించబోనని స్పష్టం చేశారు. గ్రామాలు బస్తీల్లో అభివృద్ధి నిధుల కేటాయింపులో ఎలాంటి వ్యత్యాసం ఉండబోదని ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేపడుతున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపం జాప్యాన్ని సహించబోనని దీనికి అధికారులే బాధ్యత వహించాలన్నారు. పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని పూర్తయిన పనుల నిర్వహణ బాధ్యత మున్సిపల్ గ్రామపంచాయతి ఇతర ప్రభుత్వ శాఖలదేనన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ఈఈ వెంకటేశ్వర్ రావు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిర, పంచాయతిరాజ్ డిఈ రామకృష్ణ, ఏఈ శివలాల్, మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ శాఖా, ఐటిసిపి అధికారులు, వ్యవసాయ శాఖ, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్, సత్యనారాయణాచారి, నేరెళ్ల రమేష్, నేరెళ్ల శ్రీనివాస్, జగన్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మిర్యాల రాము, జనార్దన్ రెడ్డి, పెద్దబాబు, లక్ష్మీపతి, మునిగడప వెంకటేశ్వర్లు, పద్మ, నగేష్, రమేష్, తూముల శ్రీనివాస్, లగడపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 11 న 15 వ రౌండ్ జాతీయ నులి పురుగుల నివారణ దినం

## -నులిపురుగుల నివారణకోసం -పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్ ఆగస్టు4( సమయం న్యూస్) :** పిల్లలలో నులిపురుగుల నివారణ కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఈ నెల 11 న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టరు గార్పు మాట్లాడుతూ ఈ నెల 11 న జాతీయ నూచిపురుగుల దినోత్సవాన్ని నిర్వహించి 1 నుండి 19 సంవత్సరాలు వయస్సు గల పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని అన్నారు ఈ నెల 18వ తేదీన మాఫ్ అప్ రౌండ్ నిర్వహిచాలని, ఈ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్ వాడి కేంద్రాలలో, అదే విధంగా బడి బయట పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ వేయాలని ఆదేశించారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.కె. కృష్ణ మాట్లాడుతూ. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు 2,54,000 మంది ఉన్నారని, వారికి మాత్రలు పంపిణీ చేసేందుకు సర్వం సిద్ధం చేశామని వివరించారు. ఈ మాత్రను ఆహారం తీసుకున్న తర్వాతనే నమిలి మ్రింగించాలని, 1-2 సం. లలోపు పిల్లలకు 1/2 మాత్ర పొడి చేసి ఇవ్వాలని, 2 సం.లు పైబడిన వారికి ఒక మాత్ర నమిలి మ్రింగేటట్లు చూడాలని కోరారు.అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒక నోడల్ టీచర్ ను నియమించాలని, మదరసాలు,అన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో అందరికి మాత్రలు పంపిణీ చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారి,జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారిణి ని కోరారుఅన్ని అంగన్ వాడి కేంద్రాలలో ఒడి బయిట్ల పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్ర ఇచ్చే విధంగా చూడాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి ని కోరారుజిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డా పద్మజ మాట్లాడుతూఆహారం తీసుకున్న తర్వాత ఈ మాత్ర ఇవ్వాలని, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి ఇవ్వరాదని, ఈ నెల 11న మాత్రలు ఇవ్వని,తప్పిన వారికి ఈ నెల 18 న మాప్ ఆప్ తేదిన ఇవ్వాలని సూచించారు. పాఠశాలల్లో ప్రార్థనా సమయాలలో విద్యార్థినీ,విద్యార్థులకు చేతులు శుభ్రత గురించి వివరించాలని ఆమె కోరారుఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా.విద్య, డా. ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారిణి జరీనా బేగం, హెల్త్ ఎడ్యూకేటర్ రాజ గోపాల చారి,అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సుభాష్ చంద్ర, చక్రపాణి, రమేష్, సీతారాం గౌడ్, అవినాష్, రాధ తదితరులు పాల్గొన్నారు.

# నగర వ్యాప్తంగా ఇప్పటి వరకు 7755 పాట్ హెూల్స్ కు మరమ్మతులు





**హైదరాబాద్, ఆగస్టు 04,( సమయం న్యూస్).:** గ్రేటర్ హైదరాబాద్ మున్సి పల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరం లోని ప్రధాన రహ దారులపై రోడ్ సేఫ్టీ డ్రైవ్ కొనసాగుతోంది. నగర వాసు లకు సురక్షితమైన, మెరుగైన రహదారి వాహనదారితనం కల్పించడమే ఈ డ్రైవ్ ముఖ్య ఉద్దేశం. డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం రోడ్ల మరమ్మత్తులు, కాచ్పిట్‌లు, సెంట్రల్ మీడియన్ మరమ్మత్తులు వంటి పనులు చేపట్టబడ్డాయి. నగరంలోని ఆరు జోన్లలో ఈ కార్యక్రమం సాగింది. 384 క్యాచ్ పిట్ లు మరమ్మత్తు చేయడంతో పాటు 175 క్యాచ్ పిట్ కవర్లు మార్చడం జరిగింది . మూడు సెంట్రల్ మీడియన్ లకు మరమ్మత్తు చేపట్టడం జరిగింది.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను తనిఖీ చేసిన కలెక్టర్



**ఆగస్టు 4, భద్రాద్రి కొత్తగూడెం ( సమయం న్యూస్ ) :** కరకగూడెంలోని కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు కంప్యూటర్ ల్యాబ్ వంటగది మరుగుదొడ్లను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న సదుపాయాలు విద్య బోధన ఏమైనా సమస్యలు ఉన్నాయా? మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో బాలికలకు సమగ్ర విద్యను అందించడంలో కస్తూరిబా బాలికల విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన వసతులు భద్రతా ప్రమాణాలు ఆరోగ్యకరమైన ఆహారం కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రతి విద్యార్థి చదువులో ఉన్నత స్థాయికి చేరేందుకు అవసరమైన పరిసర వాతావరణం పాఠశాలలో ఉండాలని పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పనలో రాజీ ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరిసరాలు పరిశుభ్రత తప్పకుండా పాటించాలన్నారు. విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం అందించాలి అని ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పాఠశాల ఆవరణలో మునగ కరివేపాకు ఉసిరి మొక్కలను విస్తృతంగా నాటాలన్నారు. విద్యార్థులకు ఔషధ మొక్కలపై అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాలల్లో మురుగునీరు బయటకు వెళ్లేందుకు వీలుగా డ్రైనేజీ నిర్మించాలని దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారని కలెక్టర్ దృష్టికి ఉపాధ్యాయులు తీసుకురాగా డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కరకగూడెంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నవోదయ పాఠశాలలో ఏర్పాటు చేసిన తరగతి గదులు మరుగు దొడ్లు ఇతర మౌలిక సదుపాయాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వ్యత్యా సంవత్సరంలో నవోదయ పాఠశాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. పరిశీలనలో కలెక్టర్ వెంట మండల విద్యాశాఖ అధికారి మంజుల, తాసిల్దార్ ఘంటా ప్రతాప్, డిప్యూటీ తాసిల్దార్ కాంతారావు, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, ఆర్ ఐ కృష్ణ ప్రసాద్, ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి





## పైప్‌లైన్ లీకేజీలపై స్పందించిన ఎమ్మెల్యే పోచారం

**04 ఆగస్టు 2025.. బాన్సువాడ నియోజకవర్గం :** బాన్సువాడ నియోజకవర్గంలోని చింతల్ నాగారం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడం లేదని రైతులు తమ సమస్యను ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన వెంటనే స్పందించి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.పరిశీలన సందర్భంగా పైప్‌లైన్‌లలో లీకేజీలు స్పష్టంగా కనిపించగా, అవే కారణంగా నీరు చివరి ఆయకట్టు వరకు చేరడం లేదని ఆయన గుర్తించారు. వెంటనే సంబంధిత ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి, లీకేజీలను తక్షణమే సరిచేసి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.వీటితో పాటు, మంజీరా నదిలో చెక్‌డ్యాం ఉండడం వల్ల నీటి లభ్యత ఉన్నా, పైప్‌లైన్ లోపాల వల్ల సాగునీరు అందకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న పంటలు కూడా నీటి కొరతతో నష్టపోతున్నాయి. ఈ నేపథ్యంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి మంగళవారం ఉదయం నీరు విడుదల చేయాలని CE శ్రీనివాస్‌కు సూచించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన సింగరేణి కాలరీస్ అంబులెన్స్ డ్రైవర్



**హనుమకొండ ఆగస్టు4( సమయం న్యూస్). :** హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు అశోక జంక్షన్ పరిసరాల్లో సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సింగరేణి కాలేజిస్కు సంబంధించిన అంబులెన్స్ డ్రైవ ర్ ని ట్రాఫిక్ పోలీసులు పరీక్ష చేయగా, సదరు అంబులెన్స్ డ్రైవర్ సైతం మద్యం సేవించి వాహనం నడపటం తో ఒక్కసారిగా ట్రాఫిక్ పోలీసు లు కంగుతిన్నారు. ప్రమాదం లో వున్న వారిలో చికిత్స కోసం హాస్పటల్ తరలించాల్సిన అంబులెన్సు డ్రైవర్ సూరపాక ప్రశాంత్ మద్యం సేవించి వేగంగా అంబులెన్సు నడపటం ద్వారా ఎన్ని రోడ్డు ప్రమాదాలు జరిగేవోని ఒక్కసారిసారిగా ట్రాఫిక్ పోలీసులు దీనితో అంబులెన్స్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సి. ఐ సీతారెడ్డి తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- ఎస్. సి బాలుర వసతి గృహం పరిసరాల్లో అపరిశుభ్ర వాతావరణం,మెనూ పాటించకపోవడం పై
- ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్
- మూసాపేట మండల కేంద్రంలో ఎస్. సి.బాలుర వసతి గృహం,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్ నగర్ ఆగస్టు4( సమయం న్యూస్).:** ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన వాటిని గ్రౌండింగ్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు.సోమవారం మూసా పేట మండల కేంద్రంలో

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఎస్.సి ప్రభుత్వ బాలుర వసతి గృహం,తహశీల్దార్ కార్యాలయం ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని మూసా పేట గ్రామం లో ఇ 94 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా,ఇప్పటివరకు 36 గ్రౌండింగ్ చేసినట్లు,వివిధ దశలలో నిర్మాణం లో ఉన్నట్లు అధికారులు వివరించారు

ఇందిరమ్మ గృహ లబ్ధిదారు ల తో కలెక్టర్ మాట్లాడారు. ఇందిరమ్మ లబ్దిదారుడు శ్రీనివాస్ తో మాట్లాడుతూ ఎన్ని చదరపు అడుగులలో నిర్మించారు? “554 చదరపు అడుగులలో నిర్మించినట్లు లబ్దిదారుడు తెలిపారు.ఇల్లు కట్టడానికి దశలవారీగా డబ్బులు వచ్చాయా ఇప్పటివరకు 3 దశల లో వచ్చాయి అని తెలిపారు”. ఇల్లు మొత్తం పూర్తి కావడానికి ఎంత ఖర్చు అవుతుంది?”10 లక్షలు అవుతుం దని తెలిపారు”.ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్దిదారులు త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు ఇంటి నిర్మాణం దశల ఆధారంగా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుంది అని తెలిపారు.కుటుంబ సభ్యుల వివరాలు, ఇల్లు నిర్మాణం మేస్త్రీ ఎవరి చేస్తున్నారు? “నేనే కట్టుకుంటున్నా మేడం అందుకే ఇంత తక్కువ ఖర్చు అవుతుంది” ఇప్పటివరకు ఎన్ని ట్రాక్టర్ల ఇసుక వినియోగించారు?“ ఇప్పటివరకు 8 ట్రాక్టర్ల ఇసుక వినియోగం అయినట్లు,ఇంకా ఇసుక అవసరం ఉంది. వర్షం వలన వాగు నిండిందిఇసుక తీయడానికి వీలు లేదు .ఇంటి నిర్మాణంలో ఆలస్యం అవుతుంది” అని తెలిపారు ఇందిరమ్మ కమిటీ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిం చుకోవాలని ,ఇంది రమ్మ కమిటీలు మేస్త్రీలతో మాట్లాడి తక్కువ ఖర్చుతో నిర్మాణం చేసుకునేలా చూడా లని కోరారు. గ్రామం లో



ఎస్. సి. బా లుర వసతి గృహా న్ని తనిఖీ చేశారు వసతి గృహం లో పరిశుభ్రత లేకపో వడం ,మెనూ ప్రకారం ఆహార అందించకపోవడం గమనించి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారునాణ్యమైన ఆహారం మెనూ ప్రకారం విద్యార్థుల కు అందించకపోతే కఠిన చర్యలు తీసు కుంటానని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు వసతి గృహం డ్రైనేజీ, చుట్టుపక్కల పరిసరాలు, గదులు, పరిశుభ్రంగా లేక పోవడం, వార్డెన్ లేకపోవడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు..మాట్లాడుతూ అక్కడి వసతులు ,సౌకర్యాలు,భోజనం విద్యార్థుల సంఖ్య గురించి అడిగారు 14 గదులు ఉన్నాయి 60 మంది విద్యార్థులు ఉన్నా రు .మొత్తం విద్యార్థులను లెక్కించగా 49 మంది ఉన్నారు .మి గతా వారు ఎందుకు రాలేదు ఆరా తీశారు.10 వ తరగతి విద్యార్థులు ఎంత మంది ఉన్నారు? భవిష్యత్ లక్ష్యం ఏమిటి?

మెడికల్ క్యాంపు నిర్వహించారా?ఎప్పుడు జరిగింది?

“శనివారం జరిగింది మేడం” అని విద్యార్థులు తెలిపారు వసతి గృహం గదులు , పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం నాణ్యత తో అందించాలని ఆదేశించారు.భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్? భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి తహశీల్దార్ ను ఆదేశించారు. మూసాపేట్ తహశీల్దార్ కార్యాలయంను తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆశించిన రీతిలో దరఖాస్తుల పరిష్కారం జరగటం లేదని, భూభారతి దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యత నిచ్చి వేగవంతంగా పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట తహశీల్దార్ రాజు,మండల అధికారులు అన్నారు

## నూతన రేషన్ కార్డుల పంపిణీ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చెక్కును అందజేసిన ఖేడ్ ఎమ్మెల్యే



**కంగ్టి,4ఆగస్ట్,(సమయం న్యూస్) :** కంగ్టి మండల కేంద్ర పరిధిలోని రైతు వేదికలో కంగ్టి మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సంబంధించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బెస్మిట్ లెవెల్ వరకు పూర్తి అయిన లబ్ధిదారులకు ఒక్క లక్ష రూపాయల చెక్కును అందజేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కంగ్టి మండలంలోనే నూతన రేషన్ కార్డులు మొత్తం 468 మంది లబ్ధిదారులకు మంజూరు అయినవి ఆన్లైన్ చేసుకొని ఇంకా మిగిలి ఉన్న లబ్ధిదారులకు కూడా త్వరలోనే మంజూరు అవుతాయానీ హామీ ఇచ్చారు.గత 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు లేక ఎంతో ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొన్నారని ఏది జరగాలన్న ఏది కావాలన్నా రేషన్ కార్డు అవసరం ఆరోగ్య శ్రీ కావాలన్నా, క్యాస్ట్,ఇన్కమ్ సర్టిఫికెట్ కావాలన్నా విద్యార్థుల రేషన్ కార్డు అవసరం ఉందని ఇట్టి విషయం గమనించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు ప్రజలకు అందిస్తే ఎక్కువ పథకాలు ఇవ్వాల్సి వస్తుందని రేషన్ కార్డులు ఇవ్వలేదు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన రేషన్ కార్డులు అందిస్తున్నాం అని ఎమ్మెల్యే అన్నారు.ఏ పార్టీతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రతి ఒక్క పథకం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు.పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంలో భాగంగా ఇండ్లు లేని నిరుపేదలకు 5లక్షల రూపాయలను పేదలకు అందిస్తున్నాం అని అన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్,రెండు లక్షల కన్నా తక్కువ ఉన్న రైతులకు రైతు రుణమాఫీ,రైతు భరోసా కింద 9రోజుల్లోనే 9000 కోట్ల రూపాయలను రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందని,మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామని,పేద ప్రజల కోసం నాణ్యమైన సన్నబియ్యాన్ని ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున అందజేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు ఎమ్మార్వో,ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఇందిరా మహిళల లబ్ధిదారులు మరియు రేషన్ కార్డు లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను అభినందించిన రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టు డైరెక్టర్...

..వాసం వెంకటేశ్వర రెడ్డి





**భూపాల పల్లి ఆగస్టు4( సమయం న్యూస్). :** మీ జిల్లాకు యంగ్ అండ్ డైనమిక్ కలెక్టర్ ఉన్నారని, తాను విద్యా, వైద్య రంగాలకు అత్యంత. ప్రాధాన్యతనిస్తూ ఎపుడు చూసిన క్షేత్రస్థాయిలో పర్యటిస్తుంటారని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అంటు వ్యాధులు నియంత్రణకు తీసుకున్న.ముందస్తు చర్యలు వివరించారు. వైద్య సేవలకు వచ్చే ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జ్వరాలు ప్రబలిన ప్రాంతాల్లో అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటు చేసి వ్యాధి నియంత్రణ చర్యలు చేపట్టామని తెలిపారు. గత సంవత్సరం అంటు వ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో ఈ సంవత్సరం ముందస్తుగా వైద్య క్యాంపులు నిర్వహించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని వివరించారు.

ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ఉప సంచాలకులు నాగరాజు, ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించిన లిల్లీ

**అంతర్జాతీయంగా డిజిటల్ ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి హైదరాబాద్ లో తమ కేంద్రం ప్రారంభించటం ద్వారా భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించిన లిల్లీ**

**హైదరాబాద్ ఆగస్టు4 ( సమయం న్యూస్). :** లిల్లీ యొక్క ప్రపంచ కార్యకలాపాలలో ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడంతో పాటుగా డిజిటల్ సామర్థ్యాలను బలోపేతం చేయనున్న హైదరాబాద్ సైట్.

కొత్త కేంద్రం స్థానిక ప్రతిభావంతులకు అవకాశాలను సృష్టిస్తుంది మరియు హైదరాబాద్ బయోటెక్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయనుంది.

ఎలి లిల్లీ అండ్ కంపెనీ (ఇండియా) నేడు హైదరాబాద్లో తమ కొత్త సాంకేతిక మరియు ఆవిష్కరణ కేంద్రాన్ని ప్రారంభించినట్లు వెల్లడించింది. లిల్లీ యొక్క ప్రపంచ కార్యకలాపాలలో సామర్థ్యాన్ని మెరుగుపరిచే అధునాతన డిజిటల్, సాంకేతిక సామర్థ్యాల కోసం ఒక కొత్త వ్యూహాత్మక కేంద్రంగా ఇది నిలువనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఆటోమేషన్, క్లౌడ్ కంప్యూటింగ్ , సాఫ్ట్‌వేర్ ఉత్పత్తి ఇంజనీరింగ్ వంటి రంగాలపై దృష్టి సారించడం ద్వారా, ఈ కేంద్రం ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడానికి తోడ్పడుతుంది, స్థానిక ప్రతిభకు వృద్ధి అవకాశాలను కూడా సృష్టిస్తుంది.గచ్చిబౌలిలో ఉన్న లిల్లీ యొక్క హైదరాబాద్ కేంద్రం, ఫీనిక్స్ ఈక్వినాక్స్ భవనంలోని నాలుగు అంతస్తులలో సుమారు 220,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. లిల్లీ ఇప్పటికే హైదరాబాద్ కేంద్రంలో 100 మంది నిపుణులను చేర్చుకుంది. రాబోయే కొన్ని సంవత్సరాలలో ఉద్యోగుల సంఖ్యను 1,500కి పెంచాలని యోచిస్తోంది.

ఈ కేంద్రాన్ని ఎలి లిల్లీ అండ్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ , చీఫ్ ఇన్ఫర్మేషన్, డిజిటల్ ఆఫీసర్ శ్రీ డియోగో రు , తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ ప్రభుత్వ ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబు అధికారికంగా ప్రారంభించారు. పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ఐఏఎస్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ “హైదరాబాద్‌లో అభివృద్ధి చెందుతున్న లైఫ్ సైన్సెస్ పర్యావరణ వ్యవస్థకు లిల్లీని స్వాగతించడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ కొత్త కేంద్ర ప్రారంభం, శాస్త్రీయ నైపుణ్యం, ప్రతిభావంతుల లభ్యత మరియు అంతర్జాతీయ భాగస్వామ్యాలపై నిర్మించబడిన ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా నగరం యొక్క స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. లిల్లీ వంటి మార్గదర్శక కంపెనీలు భారతదేశంతో పాటుగా ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందగల, అర్థవంతమైన ప్రభావాన్ని సృష్టించగలిగిన వాతావరణాన్ని పెంపొందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది” అని అన్నారు. గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర సమాచార సాంకేతికత, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్లు, పరిశ్రమలు వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీ శ్రీధర్ బాబు మాట్లాడుతూ “డిజిటల్ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. లిల్లీ యొక్క కొత్త కేంద్ర ప్రారంభోత్సవం ఆ అభివృద్ధికి బలమైన ధృవీకరణ. ఈ పెట్టుబడి ఆరోగ్య సంరక్షణపై సాంకేతికత యొక్క పరివర్తన ప్రభావాన్ని ప్రతిబింబిస్తుంది. ఆర్థిక వృద్ధిని నడిపించే మరియు ప్రపంచం కోసం డిజిటల్ ఆరోగ్య పరిష్కారాలను ముందుకు తీసుకెళ్లే భవిష్యత్తు-కేంద్రీకృత భాగస్వామ్యాలను సాధ్యం చేయటానికి తెలంగాణ కట్టుబడి ఉంది” అని అన్నారు.

“మా హైదరాబాద్ కేంద్ర ప్రారంభోత్సవం భారతదేశం పట్ల మా దీర్ఘకాలిక నిబద్ధతను, ఈ ప్రాంతంలో మా కార్యకలాపాలను విస్తరించాలనే మా ఉద్దేశ్యాన్ని ప్రతిబింబిస్తుంది” అని ఎలి లిల్లీ అండ్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మరియు చీఫ్ ఇన్ఫర్మేషన్, డిజిటల్ ఆఫీసర్ డియోగో రు అన్నారు. “ఈ విస్తరణ ఏఐ, డేటా సైన్స్ మరియు ఇంజనీరింగ్‌లోని అత్యుత్తమ ప్రతిభావంతులను ఒకచోట చేర్చి డిజిటల్ పునాదిని నిర్మించడానికి వీలు కల్పిస్తుంది, ఇది వినూత్న ఔషధాల ఆవిష్కరణ, పంపిణీని వేగవంతం చేస్తుంది. అపారమైన సాంకేతిక నైపుణ్యం, సహకార స్ఫూర్తి యొక్క పరిపూర్ణమిశ్రమాన్ని హైదరాబాద్ అందిస్తుంది, ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవితాన్ని మెరుగుపరచాలనే మా లక్ష్యంలో ఇది సహజ భాగస్వామిగా మారుతుంది. 1846లో భారతదేశంలో మొట్టమొదటి వైద్య పాఠశాలలలో ఒకదాన్ని స్థాపించడం నుండి కనెక్టివిటీ శక్తిని గుర్తించి రైల్వేలను స్వీకరించిన తొలి ప్రాంతాలలో ఒకటిగా ఉండటం వరకు ఈ నగరం యొక్క ఆవిష్కరణ వారసత్వం విస్తృతమైనది. ఆ చరిత్ర పై ఆధారపడి నేడు, వైద్యం, ఇంజనీరింగ్ మరియు డిజిటల్ ఆవిష్కరణలను ఏకం చేసే సమగ్ర పర్యావరణ వ్యవస్థను సృష్టించడం ద్వారా మెరుగైన ఆరోగ్య సంరక్షణ అందించే తీరును మార్చనున్నాము” అని అన్నారు. లిల్లీ యొక్క హైదరాబాద్ కేంద్రం కీలకమైన కార్యకలాపాలలో అధునాతన సాంకేతిక సామర్థ్యాలను ఏకీకృతం చేస్తుంది, వేగవంతమైన ఆవిష్కరణ, మెరుగైన సామర్థ్యం , ప్రపంచవ్యాప్తంగా రోగులకు మెరుగైన ఆరోగ్య ఫలితాలను అందించనుంది.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ**

**జీజీహెచ్, వైద్య కళాశాలల సందర్శన**

**వైద్యాధికారులతో సమీక్ష**

**నిజామాబాద్, ఆగస్టు 04( సమయం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ సూచించారు. సోమవారం ఆయన నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలలను సందర్శించారు. ముందుగా జీజీహెచ్ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తో కలిసి ఒక్కో విభాగం వారీగా అందిస్తున్న వైద్య సేవల గురించి. చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఇంకనూ అవసరం ఉన్న మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. సదుపాయాల మెరుగుదల కోసం తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హెల్త్ పాలసీకి అనుగుణంగా ప్రజలందరికీ ఆరోగ్య సేవలు అందించాలని హితవు పలికారు. మెరుగైన చికిత్సతో పాటు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, ఆసుపత్రులలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నారని ప్రశంసించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని, కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలందించాలని, తద్వారా రాష్ట్రాన్ని ఆరోగ్యవంతమైన తెలంగాణగా తీర్చిదిద్దాలని వైద్యులకు హితవు పలికారు. ఎంతో నమ్మకంతో ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి వారి మనోభావాలు గౌరవిస్తూ సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. చికిత్స వివరాలను రోగి



కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలని, తద్వారా వారిలో నమ్మకం పెంపొందించాలని సూచించారు. అనంతరం మెడికల్ కాలేజీ పనితీరుపై ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమోహన్ తో కలిసి సమీక్షించారు. వైద్య విద్యార్థుల శిక్షణలో భాగంగా కమ్యూనిటీ ఆరోగ్య శిబిరాల నిర్వహణపై చైర్మన్ తారిఖ్ అన్సారీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జీజీహెచ్ కు మెడికల్ కాలేజీ అనుబంధంగా ఉన్నందున దీని వల్ల రోగులు,. వైద్య విద్యార్థులు పూర్తి స్థాయిలో ప్రయోజనం పొందేలా చూడాలన్నారు. జీజీహెచ్, మెడికల్ కాలేజీల పనితీరు, నిర్వహణకు సంబంధించి సమగ్ర అంశాలను పొందుపరుస్తూ కమిషన్ కార్యాలయానికి నివేదికలు పంపాలని చైర్మన్ సూచించారు. కాగా, ఆసుపత్రి, మెడికల్ కాలేజీలను సందర్శించిన రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణమోహన్ లు పుష్ప గుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. సమీక్షలో వివిధ విభాగాల హెచ్ఓడీలు, డాక్టర్లు, వైద్య కళాశాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ లో ముమ్మరంగా వర్షాకాల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

**హైదరాబాద్, ఆగస్ట్ 4,( సమయం న్యూస్). :** నగరంలో వర్షాకాల ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతున్నదిగ్రేటర్ వర్షాకాలం లో పరిశు భ్రమైన వాతావరణం కల్పించి ప్రజలను ఆరోగ్యం పాలు కాకుండా వివిధ విభాగాల ద్వారా శానిటేషు కాయక్రమం ప్రజల స్తానిక ప్రజా ప్రతినిధులు సమన్వయం తో విజయవంతంగా జరుగుతున్నదిఈ కార్యక్రమం జులై 26 నుండి ఆగస్టు 8 వరకు 150 వార్డులలో పూర్తి చేసి వర్షా కాలంలో నగరాన్ని పరిశుభ్రంగా ఉండేందుకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ముమ్మరంగా కొనసాతున్నది..శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ లో శానిటేషన్శానిటేషన్ చర్యలు , ఎంటమాలోజీ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, వెటర్నరీ, యు బి డి, యు సి డి విభాగాలు సమన్వయం తో పని చేసి విజయవంతంగా కొనసాగుతున్నాయి.




శానిటేషన్ :611 కాలనీ లు679 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ తరలింపు. 1195 మెట్రిక్ టన్నుల భవనా నిర్మాణ వ్యర్థాలు సేకరణ ఎంట మాలోజీడెంగ్యూ 62కేసులు నమోదు,

2887 ఇళ్ల ను amho సందర్శన,

2837 డి సి సందర్శన152 జోనల్ కమిషనర్ సందర్శనా 176393ఇళ్ల లో ఏ ఎల్ ఓ కార్యక్రమాలు.

ఇంజనీరింగ్ :72.21 మెట్రిక్ టన్నుల భవన నిర్మాణాల వ్యర్థాలను తరలింపు.888 పాట్ హిల్స్ మరమ్మత్తులు

122క్యాచ్ పిట్ రిపేర్డ్,144 క్యాచ్ పిట్

టౌన్ ప్లానింగ్

140 కేసులకు

రూ.1,20283 సి సి యం ఎస్ యాప్ యాప్ ద్వారా జరిమానా వేశారు.

1555011 రూపాయలు జరిమానా విధించారు.

.338.82 సి అండ్ డి లిఫ్టింగ్.

వెటర్నరీ :1001sterilisation

4661 ఏ ఆర్ వి చేశారు.

యు బి డి

469పార్కుల క్లీన్.

328 ట్రిప్స్

యు సి డి

22,482 ఇళ్లను పరిశీలన,

1276 సి పీఓ, ఆర్ పి పాల్గొన్నారు.

162 ర్యాలీ నిర్వహణ.

336 స్కూల్ మీటింగ్,నిర్వహణ

15,087 స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులను పరిశీలన.

**రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు శ్రీ పోచారం శ్రీనివాస్రెడ్డి.**





బాన్సువాడ పట్టణ కేంద్రంలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించే సబ్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం, రూ.54 లక్షలతో DSPకార్యాలయం భవన నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు.

కార్యాలయాల నిర్మాణ పనుల పురోగతిపై కాంట్రాక్టరుతో వివరాలు తెలుసుకొని నాణ్యత లోపం లేకుండా నిర్మించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ DSP శ్రీ విఠల్ రెడ్డి గారు, ప్రవీణ్ రెడ్డి గారు మరియు బాన్సువాడ పట్టణ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు

# సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ4 ఆగస్టు4( సమయం న్యూస్). :** రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను వరంగల్ ఎన్ఐటి వద్ద హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ కు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మొక్కను అందించి స్వాగతం పలికారు.

# ముంపును సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు సమయాత్తం కావాలి

**: రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్**

**వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ లతో కలసి గ్రేటర్ వరంగల్ లో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులతో స్పెషల్ సీఎస్ సమీక్ష.**

**అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో గ్రేటర్ నగరంలోని ప్రధాన నాలలను పరిశీలించిన స్పెషల్ సీఎస్**

**వరంగల్: ఆగస్టు4( సమయం న్యూస్). :** వర్షాకాలంలో తలెత్తే ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా సమాయాత్తం కావాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయంలో అరవింద్ కుమార్ వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరిష్, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి లతో కలసి గ్రేటర్ వరంగల్ నగరంలో

వర్షాకాలంలో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు ప్రణాళికల్లో భాగంగా, వరద ముంపు ప్రాంతాలను గుర్తించడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండటం వంటి అంశాలపై కూలంకషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ మాట్లాడుతూ గతంలో వరద ముంపు సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు."ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు తీసుకోవాలని, సకాలంలో స్పందించకపోతే చిన్న సమస్య కూడా పెద్ద విపత్తుగా మారే అవకాశం ఉంటుందని అరవింద్ కుమార్ అధికారులను హెచ్చరించారు.అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నగరంలోని ప్రధాన నాలల స్థితిగతులు, పూడికతీత పై సమీక్షిస్తూ వరద నీరు నిలువకుండా నాలాల్లోకి పంపేలా ముందస్తుగా పనులు చేయాలన్నారు. బయటి నుంచి వచ్చే వరద నీటిని దారి మళ్లించేలా చూడాలని, జిల్లాలో బల్దియా ఆధ్వర్యంలో నిర్వహించబడే డిఆర్ఎఫ్, జిల్లా అగ్నిమాపక శాఖ, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు భారీ వర్షాల వల్ల నష్టం జరగకుండా ముంపు నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయి లో 6 ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని అత్యవసత్యవసర పరిస్థితుల్లో ఈ బృందాలను వినియోగించుకోవాలని అన్నారు. దీంతో పాటుగా ఆపద మిత్ర వాలంటీర్ల సేవలు






కూడా ఉపయోగిం చుకోవాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా, సైరన్ ద్వారా నగరంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే సిద్దం చేసుకోవాలన్నారు.గ్రేటర్ వరంగల్ లోని 66 డివిజన్ల కార్పొరేటర్లు, ఆధికారులతో వాట్సఅప్ గ్రూప్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలే నేపథ్యంలో ముఖ్యంగా తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ మాట్లాడుతూ ముందస్తుగా వరద నివారణ ప్రణాళికలను చేసుకొన్నచో సునాయసంగా వరదనుండి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవచ్చునని అన్నారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వర్షాకాలంలో తక్షణ చర్యలకు అవసరమైన సిబ్బంది, వాహనాలు, డ్రైనేజీ పరికరాలు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందుగానే సమర్థవంతమైన ప్రణాళికతో ఉన్నట్లు తెలిపారు. సత్వర సహాయార్థం జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424 ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలో డి.ఆర్ ఎఫ్ బృందాలతో పాటు ఆపద మిత్ర వాలంటీర్ల సేవలు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో తాగునీటి కలిషితం కాకుండా ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు, అన్ని చెరువుల ఎఫ్ టి ఎల్ మ్యాపింగ్ చేస్తున్నట్లు తెలిపారు.హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ లో గల 193 లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వహణతో పాటు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టుటకు అప్రమత్తంగా ఉంచడం జరిగిందన్నారు. డిఆర్ ఎఫ్ సిబ్బందితో పాటు అసిస్టెంట్ ఇంజనీర్, సానిటరీ ఇన్స్పెక్టర్, కార్మికులతో ప్రత్యేక బృందాలను నియమించడం జరిగిందన్నారు.బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి మాట్లాడుతూ కార్పొరేషన్ కు చెందిన సమాచారాన్ని అందజేయడానికి నగర వ్యాప్తం గా 5 ప్రాంతాల్లో వేరియబుల్ మెసేజ్ డిస్ప్లే బోర్డ్ సమాచారాన్ని ప్రదర్శిస్తూ ప్రజలకు అప్రమత్తం చేయడం జరుగుతున్నదని,బల్దియా ప్రధాన కార్యాలయం లో టోల్ ఫ్రీ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1980 ఫోన్ నెం :9701999645, వాట్స్ అప్ నెం: 9701999676 ద్వారావర్షానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న సత్వరమే సహాయం అందించనున్నట్లు తెలిపారు. ప్రజల కు పబ్లిక్ అనౌన్స్ మెంట్ ద్వారా కూడా సమాచారం అందిస్తూ ఐ సి సి సి ద్వారా ఎప్పటికపుడు వర్షపాత తీవ్రత ను గుర్తిస్తూ క్షేత్ర స్తాయి లో ఉండే అధికారులకు సమాచారం అందజేసి పరిష్కరించేలా చూస్తున్నట్లు, 100 కార్యాచరణ లో భాగం గా సి డి ఏం ఏ సూచించినట్లు డ్రైన్ లకు మెష్ లు ఏర్పాటు చేస్తూ లోతట్టు ప్రాంతాల్లో ఎప్పటికపుడు డీ వాటరింగ్ , శానిటేషన్ కు సంబంధించి డ్రైన్ లలో ఎప్పటికపుడు చెత్త తొలగింపు ప్రక్రియ భారీ వర్షాలు కురిసే క్రమం లో ప్రజలను సురక్షితం గా పునరావాస కేంద్రాలకు తరలించి వారికి బెడ్ షీట్లు ఆహారం అందించేలా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ అన్నారు.శిథిల భవనాలకు నోటీసులు జారీ, వారిని తక్షణమే ఖాళీ చేయించడం జరుగుతున్నదని అన్నారు.అనంతరం ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి నయీమ్ నగర్ నాలా,, రాజాజీ నగర్ కల్వర్టు, ప్రెసిడెంట్ పాఠశాల నుండి నయీమ్ నగర్ వరకు రిటర్నింగ్ నిర్మించిన రిటైనింగ్ వాల్, జవహర్ నగర్, సమ్మయ్య నగర్, భద్రకాళి చెరువు ఎఫ్ టి ఎల్ లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు రవిందర్, పారిశుధ్య, ఇంజనీరింగ్, ఎలక్ట్రిక్, డిఆర్ ఎఫ్, టౌన్ ప్లానింగ్, స్మార్ట్ సిటీ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



లండన్ ఓవల్ టెస్టులో భారత్ అద్భుత విజయం సాధించింది. ఐదో మ్యాచ్‌లో నెగ్గాలంటే 35 పరుగులు కాపాడుకుంటూ, నాలుగు వికెట్లు పడగొట్టాల్సిన దశలో టీమ్‌ఇండియా అద్భుతంగా పోరాడింది. 339-6తో బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్‌ను 367 పరుగులకే ఆలౌట్ చేసింది. రసవత్తరంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ 6 పరుగుల తేడాతో నెగ్గింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమం అయ్యింది.



# భారత్ అద్భుత విజయం

## రసవత్తరంగా సాగిన మ్యాచ్

### భారత్ 6 పరుగుల తేడాతో విన్.. ఐదు టెస్టుల సిరీస్ 2-2తో సమం



339-6తో ఐదో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్, మరో 28 పరుగులు చేసి చివరి నాలుగు వికెట్లు కోల్పోయింది. 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 367 స్కోర్?కే ఆలౌటైంది. ఐదో రోజు ఇంగ్లాండ్ చేతిలో నాలుగు వికెట్లతో, 35 పరుగులు కావాల్సిన దశలో ఆట ప్రారంభించింది. ఈ దశలో టీమ్‌ఇండియా ఐదో రోజు తొలి ఓవర్?లోనే జెమీ స్మిత్ వికెట్ తీసింది. ఆ తర్వాత జెమ్మీ ఓవర్టన్, జోష్ టంగ్ వికెట్లు కూడా తొందరగానే కూల్చినా, గస్ అట్కిసన్ (29 బంతుల్లో 17 పరుగులు) పోరాడాడు. మరోవైపు, గాయపడిన వోక్స్ బ్యాటింగ్?కు వచ్చాడు. ఈ దశలో అట్కిసన్ పోరాడాడు. వీలుచికినప్పుడల్లా పరుగులు సాధిస్తూ, టీమ్‌ఇండియా అభిమానుల్లో గుబులు రేపాడు. కానీ, చివర్లో సిరాజ్ అద్భుత బంతికి అట్కిసన్?ను బౌల్డ్? చేసి జట్టుకు విజయం ఖరారు చేశాడు. టీమ్‌ఇండియా బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 5, ప్రసిద్ధ్ కృష్ణ 4, ఆకాశ్ దీప్ 1 వికెట్ దక్కించుకున్నారు.కాగా, ఈ సిరీస్?లో తొలి మ్యాచ్?లో ఇంగ్లాండ్ నెగ్గాగ, ఎడ్జ్?బాస్టన్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్?లో భారత్ విజయం సాధించింది. ఇక ప్రతిష్ఠాత్మక లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో టీమ్‌ఇండియా పోరాడి ఓడింది. నాలుగో మ్యాచ్?లో ఇంగ్లాండ్ మరోసారి భారత్?పై పైచేయి సాధించి నెగ్గింది. దీంతో నాలుగు టెస్టులు ముగిసేసరికి ఇంగ్లాండ్ 2-1తో లీడ్?లోకి వెళ్లింది. తాజాగా లండన్ వేదికగా జరిగిన ఐదో మ్యాచ్?లో టీమ్‌ఇండియా అద్భుతంగా పోరాడి 6 పరుగుల విజయం సాధించింది. దీంతో సిరీస్ 2-2తో సమం అయ్యింది.


**భారత్ చారిత్రాత్మక విజయానికి 5 ప్రధాన కారణాలు..**

ఓవల్ టెస్ట్‌లో భారత్ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇంత తక్కువ తేడాతో భారత్ విజయం సాధించడం టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి. ఐదో టెస్టులో భారత్ విజయం అందుకోవడంతో ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ 2-2తో డ్రాగా ముగిసింది. ఐదో టెస్ట్‌లో మొదటి ఇన్నింగ్స్ కేవలం 224 పరుగులకే ఆలౌట్ కావడం నుంచి 6 పరుగుల చారిత్రాత్మక విజయాన్ని అందుకోవడం వరకు చాలా అద్భుతాలు జరిగాయి. ఓవల్ టెస్ట్‌లో భారత జట్టు విజయం సాధించడానికి దోహదపడిన ఐదు విషయాలు గురించి తెలుసుకుందాం. జస్ప్రీత్ బుమ్రా ఐదో టెస్ట్ ఆడటం లేదు, కాబట్టి మహ్మద్ సిరాజ్ భారత్ అత్యంత అనుభవజ్ఞుడైన ఫాస్ట్ బౌలర్. పేస్ అటాక్‌కు నాయకత్వం వహిస్తూ, అతను మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ మానసికంగా చాలా బలంగా కనిపించాడు, అతని ప్రతి బంతి ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌ను ముప్పతిప్పలు పెట్టింది. అతని బాడీ లాంగ్వేజ్ చూసి, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్‌దీప్ బౌలింగ్ కూడా చాలా భిన్నంగా కనిపించింది. సాధారణంగా భారత జట్టు లీడ్ బౌలర్ బాగా రాణిస్తున్నట్లు కనిపిస్తుంది, కానీ అతనికి మద్దతు లభించదు. ఓవల్ టెస్ట్‌లో, ఒకవైపు, మహమ్మద్ సిరాజ్ నాయకత్వం వహిస్తూ 9 వికెట్లు పడగొట్టాడు, అయితే ప్రసిద్ధ్ కృష్ణ అతనికి పూర్తి మద్దతు ఇచ్చి మ్యాచ్‌లో మొత్తం 8 వికెట్లు పడగొట్టాడు. సిరీస్ అంతటా, భారత జట్టు యాజమాన్యం బ్యాటింగ్‌లో ప్రత్యేక వ్యూహాన్ని అనుసరించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 153 పరుగులకే 6 వికెట్లు కోల్పోగా, చివరి 4 వికెట్లు 71 పరుగులు జోడించి భారత్ గౌరవప్రదమైన స్కోరును 224కు చేర్చింది. రెండో ఇన్నింగ్స్ ముగిసే సమయానికి వాషింగ్టన్ సుందర్ 53 పరుగులు చేసి, భారత స్కోరును 400కి దగ్గరగా తీసుకెళ్లాడు. సుందర్ ఇన్నింగ్స్ ఆడి ఉండకపోతే, ఇంగ్లాండ్‌కు 330-340 లక్ష్యాన్ని సాధించి ఉండేది. ఐదో రోజు, ఇంగ్లాండ్ గెలవడానికి 35 పరుగులు చేయాల్సి వచ్చింది. ఐదో రోజు కేవలం 4 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశారు. ఇన్నింగ్స్‌లో 80 ఓవర్ల తర్వాత, భారత జట్టుకు కొత్త బంతి అందుబాటులో ఉంది. సిరాజ్, కృష్ణ పాత బంతిని చాలాసార్లు స్వింగ్ చేస్తున్నారు, దీని కారణంగా ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్ ఆడలేకపోయారు. భారతదేశం కొత్త బంతిని తీసుకొని ఉంటే, బహుశా అది పాత బంతి కంటే ఎక్కువగా బౌన్స్ అయ్యేది, అటువంటి పరిస్థితిలో ఆడటం బ్యాట్స్‌మెన్‌కు ఈజీ అయ్యేది. యశస్వి జైస్వాల్ ఓవల్ టెస్ట్‌కు ముందు 8 ఇన్నింగ్స్‌లలో 323 పరుగులు చేశాడు. అదే సమయంలో, ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లోని చివరి 6 ఇన్నింగ్స్‌లలో జైస్వాల్ నిరంతరం విఫలమై ఉన్నాడు. చివరగా, ఓవల్ టెస్ట్‌లో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 23 పరుగుల ఆధిక్యంలోకి వచ్చినప్పుడు జైస్వాల్ సెంచరీ చేశాడు. రెండవ ఇన్నింగ్స్‌లో, జైస్వాల్ 118 పరుగులు చేసి తన దాహాన్ని తీర్చుకున్నాడు. అతని కారణంగా, భారతదేశం రెండవ ఇన్నింగ్స్‌లో 396 పరుగులను చేరుకోగలిగింది.

## సరైన ప్లేస్‌లలో బంతు వేయడంపై దృష్టి పెట్టాను

### మ్యాచ్ అనంతరం మహ్మద్ సిరాజ్ వ్యాఖ్యలు

4వ రోజు ముగిసేసరికి ఇంగ్లాండ్ జట్టుకు కేవలం 37 పరుగులు మాత్రమే కావాలి. ఇంకా చేతిలో నాలుగు వికెట్లు ఉన్నాయి. దీంతో మ్యాచ్ ఎక్కువ శాతం ఇంగ్లండ్‌వైపే మొగ్గుతుందని అంతా భావించారు. కానీ ఐదో రోజు జరగబోయే అద్భుతాన్ని ఊహించిన వాళ్లు చాలా తక్కువమందే ఉండి ఉంటారు. కానీ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణకు వేరే ఆలోచనలు ఉన్నాయి. ఈ ఉదయం సెషన్‌లో వీళ్లిద్దరు ఇంగ్లీష్ మిడిల్ -లోయర్ ఆర్డర్‌ను కూల్చివేశారు. చివరి ఇన్నింగ్స్‌లో మ్యాచ్‌లో సిరాజ్ ఐదు వికెట్లు, కృష్ణ నాలుగు వికెట్లు పడగొట్టారు. ఇది దేశ టెస్టు క్రికెట్ చరిత్రలో ఉన్న గొప్ప టెస్టుల్లో ఒకటిగా నిలిచింది. "నేను ఈ రోజు నిద్ర లేచినప్పుడు నేను దీన్ని చేయగలనని నమ్మాను. అది గూగుల్ నుంచి ఒక ఫోటో తీసి, నేను దీన్ని చేయగలనని నా వాల్‌పేపర్‌గా పెట్టుకున్నాను. నేను ఆ (బ్రూక్) క్యాచ్‌ను సరిగ్గా పట్టుకొని ఉంటే బహుశా మ్యాచ్ ఇక్కడి వరకు వచ్చేది కాదు. "కానీ బ్రూక్ నిజంగా బాగా ఆడాడు. అది హృదయ విదారకమైన క్షణం." అని సిరాజ్ అన్నాడు. విజయం తర్వాత మాట్లాడుతూ, సిరాజ్ తన ఆనందాన్ని వెల్లడించాడు. "నేను సరైన ప్లేస్‌లలో బంతు వేయడంపై దృష్టి పెట్టాను. వికెట్లు లేదా పరుగులు నాకు పట్టింపు లేదు. నేను నా ప్రణాళికలకు కట్టుబడి ఉంటే, ఏదైనా జరగవచ్చని నాకు తెలుసు. ఆ క్యాచ్ - నేను కుషన్‌ను తాకానో లేదో నాకు కచ్చితంగా తెలియదు, కానీ అది మ్యాచ్‌ను మలుపు తిప్పింది, "అని అన్నాడు. ముందుగా, తన ఇన్నింగ్స్ ప్రారంభంలోనే హ్యారీ బ్రూక్ ఇచ్చిన క్యాచ్‌ను సిరాజ్ డ్రాప్ చేశాడు, బ్రూక్, జో రూట్‌తో కలిసి ఇంగ్లాండ్‌ను 301 పరుగులు చేయడంలో కీలక పాత్ర పోషించారు. అందుకే సిరాజ్ క్యాచ్ చాలా విలువైందిగా పేర్కొన్నారు. సింగిల్ డిజిట్‌కు అవుట్ కావాల్సిన బ్రూక్ తర్వాత సిరాజ్ క్యాచ్ డ్రాప్‌తో వేగవంతమైన సెంచీర చేశాడు. బ్రూక్ బ్యాటింగ్‌ను ప్రమాదకరమైనదిగా సిరాజ్ అభివర్ణించాడు కానీ మలుపు తిరుగుతుందనే నమ్మకంతో ఉన్నాడు: "బ్రూక్ T20 మోడ్‌లోకి వెళ్లాడు. మేము విజయం నుంచి దూరంగా వచ్చినట్టు అనిపించింది. కానీ నేను నన్ను నేను చెప్పుకుంటూనే ఉన్నాను, 'మనం ఇంకా దీన్ని గెలవగలం' అని అన్నాడు. సిరాజ్ అత్యధిక వికెట్-టేకర్‌గా 32 సగటుతో 23 వికెట్లు పడగొట్టి సిరీస్‌ను ముగించాడు. జస్ప్రీత్ బుమ్రా పక్కన పెట్టడంతో, హైదరాబాద్ పేసర్ అత్యంత ముఖ్యమైన సమయంలో ముందుకు వచ్చి, సిరీస్‌లో భారతదేశ బౌలింగ్‌కు నాయకత్వం వహించాడు.



## విడాకులపై సైనా-కశ్యప్ యూటర్న్

ఇటీవలె విడిపోతున్నట్లు ప్రకటించిన బ్యాడ్మింటన్ జంట సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ మళ్లీ ఒక్కటయ్యారు. ఈ మేరకు "మళ్లీ ప్రయత్నిస్తున్నాం" అంటూ సైనా శనివారం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ పోస్ట్ చేసింది. "కొన్నిసార్లు దూరం వల్ల ఉనికి విలువ తెలుస్తుంది. బంధాన్ని కొనసాగించేందుకు మేము మళ్లీ ప్రయత్నిస్తున్నాం" అని పోస్ట్‌లో పేర్కొంది. కశ్యప్‌తో కలిసి ఉన్న ఫొటోను ఆమె షేర్ చేశారు. కాగా, అంతకుముందు గత నెలలో సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ తమ ఏడేళ్ల వివాహ బంధానికి ముగింపు పలుకుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్వయంగా సైనా వెల్లడించారు. ఎంతో ఆలోచించి, చర్చించిన అనంతరం తాను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు సైనా ప్రకటించారు. "జీవితం కొన్ని సార్లు మనల్ని విభిన్న మార్గంలోకి తీసుకెళ్తుంది. సుదీర్ఘ చర్చలు ఎన్నో ఆలోచనల తర్వాత నేను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నాం. ప్రశాంతతను ఎంచుకున్నాం. ఈ సమయంలో మా గోప్యతకు గౌరవం ఇస్తారని భావిస్తున్నాం" అని సైనా తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ తీసుకుంటుండగా వీరి మధ్య స్నేహం మొదలైంది. ఆ తర్వాత ప్రేమగా మారగా, 2018లో సైనా, కశ్యప్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. గత కొంతకాలంగా వరుసగా గాయాల బారిన పడిన సైనా, ఫామ్‌ను కోల్పోయారు. చివరిసారిగా 2023 జూన్‌లో ప్రొఫెషనల్ సర్క్యూట్‌లో ఆడారు. తాను ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నట్లు గతేడాది ప్రకటించిన సైనా, కెరీర్‌పై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. సైనా ఒలింపిక్ కాంస్య పతకం, ప్రపంచ నెంబర్ వన్ ర్యాంకింగ్‌తో ప్రపంచ ఐకాన్‌గా మారారు. సైనా అద్భుత కృషికి గానూ 2009లో అర్జున అవార్డు, 2010లో రాజీవ్ గాంధీ ఖేల్ రత్న అవార్డులన్ను ఆమె అందుకున్నారు. సైనా ప్రధాన బ్యాడ్మింటన్ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడమే కాక వివిధ ట్రోఫీలు, పతకాలను కూడా సాధించారు. క్రీడల్లో ప్రపంచ నంబర్ 1 ర్యాంకింగ్‌ను కలిగి ఉన్న ఏకైక భారత మహిళా క్రీడాకారిణిగా రికార్డ్ నెలకొల్పారు. మరోవైపు, కాంపిటీటివ్ బ్యాడ్మింటన్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన కశ్యప్, ఆ తర్వాత కోచింగ్‌పై దృష్టిపెట్టారు. కశ్యప్ ప్రపంచ టాప్ 10లోకి ప్రవేశించి 2014 కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణాన్ని గెలుచుకున్నారు. 32 సంవత్సరాల తర్వాత ఒక భారతీయ బ్యాడ్మింటన్ ఆటగాడు కామన్వెల్త్ క్రీడల్లో బంగారు పతకం సాధించడం అదే తొలిసారి.

## కోహ్లీ.. రిటైర్మెంట్ వెనక్కి తీసుకో



### కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కీలక వ్యాఖ్యలు

భారత్-ఇంగ్లాండ్ మధ్య కీలకమైన ఐదో టెస్టు జరుగుతున్న వేళ, విరాట్ కోహ్లీని ఉద్దేశించి కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విరాట్ కోహ్లీని టెస్టు క్రికెట్ నుంచి తన రిటైర్మెంట్ నిర్ణయంపై పునరాలోచించాలని ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. దేశానికి కోహ్లీ అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. థరూర్ చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్?గా మరింది. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు టెస్టు క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు కోహ్లీ ప్రకటించారు.నేను ఈ సిరీస్‌లో విరాట్ కోహ్లీని కొన్నిసార్లు మిస్ అయ్యాను. ఈ టెస్ట్ మ్యాచ్‌లో ఆయన లేని లోటు ఎంతగానో కనిపించింది. ఆయన అద్భుతమైన బ్యాటింగ్ నైపుణ్యాలను పక్కన పెడితే, ఆయన ఓర్పు, అభిరుచి, మైదానంలో ప్రేరణ కలిగించే స్వభావం, ఆయన ఉనికి బహుశా ఫలితాన్ని మార్చగలిగే అంశాలు. విరాట్, దేశానికి మీ అవసరం ఉందని అన్నారు. అయితే, థరూర్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. దీంతో కోహ్లీ అభిమానులు, క్రికెట్ లవర్స్ థరూర్ ట్వీట్?ను కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. చాలా మంది అభిమానులు థరూర్ అభిప్రాయంతో ఏకీభవిస్తూ, విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్‌లోకి తిరిగి రావాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భారత బ్యాట్స్‌మెన్ పటిష్టమైన ప్రదర్శన కనబరిచినప్పటికీ సగటు అభిమాని మైదానంలో 'కింగ్ కోహ్లీ' లేని లోటు స్పష్టంగా కనిపించినట్లు శశి థరూర్ చెప్పుకొచ్చారు. 36 ఏళ్ల విరాట్ కోహ్లీ భారత క్రికెట్ చరిత్రలో అనేక మైలురాళ్లను అధిగమించారు. ఆయన భారత్ తరపున 123 టెస్టు మ్యాచ్‌లు ఆడారు. ఈ మ్యాచ్‌ల్లో ఆయన 46.85 సగటుతో 9230 పరుగులు సాధించారు. టెస్టు క్రికెట్‌లో కోహ్లీ బ్యాట్ నుంచి 30 సెంచరీలు, 31 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక వ్యక్తిగత స్కోరు 254లి (నాటౌట్). కోహ్లీ భారత టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్ కూడా. ఆయన నాయకత్వంలో భారత జట్టు 68 టెస్టులలో 40 విజయాలను నమోదు చేసింది. కేవలం 17




# కూలీలో సైమన్ పాత్రలో ఒదిగిపోయిన నాగ్

## ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రజనీ ప్రశంసలు

'కూలీ' కథ చెప్పగానే అందులో సైమన్ పాత్ర తాను చేయాలన్నంత ఆసక్తి కలిగిందని దాన్ని నాగార్జున లాంటి నటుడు పోషించి అదరగొట్టారని అగ్ర కథానాయకుడు రజనీకాంత్ అన్నారు. ఆయన కీలక పాత్రలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ' ఆగస్టు 14న విడుదల కానుంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన 'ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో రజనీకాంత్ స్పెషల్ వీడియోతో తెలుగు వారిని పలకరించారు. తెలుగు సినీ ప్రేక్షకులకు నా నమస్కారం. నేను ఇండస్ట్రీక్రి వచ్చి 50 ఏళ్లు. ఈ సంవత్సరంలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నేను నటించిన 'కూలీ' ఆగస్టు 14న రావడం సంతోషంగా ఉంది. తెలుగులో రాజమౌళి ఎలాగో తమిళంలో లోకేశ్ కనగరాజ్ అలా. ఆయన చేసిన సినిమాలన్నీ హిట్. ఇంకొక గొప్ప విషయం ఏంటంటే, ఇందులో పలువురు స్టార్స్ నటించారు. చాలాఏళ్ల తర్వాత సత్యరాజ్‌తో చేస్తున్నా. ఇక శ్రుతిహాసన్, ఉపేంద్ర, సౌబిన్‌లతో పాటు- ఆమిర్‌ఖాన్ స్పెషల్ అపియరెన్స్ ఉంది. ముఖ్యంగా నాగార్జున ఇందులో విలన్‌గా చేస్తున్నారు. అసలు 'కూలీ' సబ్జెక్ట్ విన్న వింటనే సైమన్ పాత్ర నేనే చేయాలన్న ఆసక్తి కలిగింది. ఆ పాత్ర ఎవరు చేస్తారా? అని ఎదురుచూశా. ఎందుకంటే చాలా స్టైలిష్‌గా ఉంటుంది. ఆర్నెళ్ల పాటు వెతికాం. ఈ పాత్ర గురించి ఒక నటుడితో ఆరుసార్లు సిటింగ్ అయింది. అయినా ఓకే అవలేదు' అని లోకేశ్ నాతో అన్నారు. 'ఎవరు ఆయన' అని నేను అడిగా. నాగార్జున పేరు చెప్పగానే ఆశ్చర్యపోయా. ఆ తర్వాత ఆయన ఒప్పుకొన్నారని తెలిసి సంతోషంగా అనిపించింది. ఎందుకంటే, డబ్బు కోసం సినిమాలు చేసే వ్యక్తి కాదు. ఆయనకు ఆ అవసరం లేదు. మేమిద్దరం 33 ఏళ్ల కిందట ఒక సినిమా చేశాం. అప్పుడు ఎలా ఉన్నారో, ఇప్పుడూ అలాగే ఉన్నారు. నాకు జుట్టు కూడా ఊడిపోయింది. నాగార్జునతో పని చేస్తుండగా 'మీ ఆరోగ్య రహస్యం ఏంటి' అని అడిగాను. 'ఏమీ లేదు సర్.. వ్యాయామం, ఈత, కొద్దిగా డైట్. సాయంత్రం 6 గంటలకు డిన్నర్ అయిపోతుంది. మా తండ్రి నుంచి వచ్చిన జీన్స్ కూడా ఒక కారణం. దాంతో పాటు, నా తండ్రి నాకో సలహా ఇచ్చారు. 'బయట విషయాలు తలలోకి ఎక్కించుకోవద్దని చెప్పారు' అని నాగార్జున నాతో చెప్పారు. 17 రోజుల షెడ్యూల్ కోసం ఇద్దరం థాయ్‌లాండ్ వెళ్లాం. అది నా జీవితంలో మర్చిపోను. సైమన్ పాత్రలో ఆయన నటన చూస్తుంటే, నాకే ఆశ్చర్యమేసింది. బాషా-ఆంటోనీ ఎలాగో.. కూలీ-సైమన్ అలా ఉంటుంది. ఇక ఇందులో అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందరినీ ఆకట్టు-కుంటుందని రజనీకాంత్ అన్నారు.

# ఎన్టీఆర్ డ్యాన్స్ అదుర్స్

## వార్-2 ప్రచారంలో హృతిక్ రోషన్




ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో రానున్న చిత్రం 'వార్ 2' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా వీరిద్దరూ వరుస పోస్టలతో ఆడియన్స్‌లో జోష్ పెంచారు. ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ పోటాపోటీగా తలపడనున్న విషయం తెలిసిందే. ఇప్పుడు సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్ విషయంలోనూ ఈ ఇద్దరూ పోటీపడ్డారు. మాటల యుద్ధం ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా హృతిక్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎన్టీఆర్ డ్యాన్స్‌పై ప్రశంసలు కురిపించారు. 'నేను ఇప్పటివరకూ వర్క్ చేసిన సహనటుల్లో రిహార్సల్స్ అవసరం లేని ఒకేఒక్క హీరో ఎన్టీఆర్. ఎంత కష్టమైన మూమెంట్ అయినా ఆయన ప్రత్యేకంగా రిహార్సల్స్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ప్రతి స్టెప్ ఆయనకి సులభమే. ఈ సినిమా షూటింగ్ సమయంలో తన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని తెలిపారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా 'వార్ 2' రూపొందింది. కియారా అడ్వాణీ కథానాయికగా కనిపించనున్నారు. మొదట ఈ సినిమా గురించి పోస్ట్ పెట్టిన హృతిక్. 'వార్ మొదలైంది. ఒక హ్యాష్‌ట్యాగ్ ఈ యుద్ధం గురించి మీకు చెబుతుంది. ఈ ట్యాగ్‌తోనే నేను ప్రత్యేకమైన సమాచారాన్ని పంచుకుంటాను' అని తెలిపారు. దీనిపై స్పందించిన ఎన్టీఆర్.. 'అప్‌డేట్స్, ప్రత్యేక విశేషాలు పంచుకుంటారా..!అనేది ఉపయోగించాలని మనం ముందే మాట్లాడుకున్నాం కదా. ఎందుకంటే అసలు యుద్ధం ప్రారంభమయ్యేది ఈవిధంగానే కాబట్టి ఈ హ్యాష్ ట్యాగ్‌నే వాడాలి' అంటూ రాసుకొచ్చారు. నేను చెప్పేది బాగుందని మీరు అన్నారు అంటే నేను గెలిచేసినట్లే.. హృతిక్ సర్' అంటూ ఎన్టీఆర్ ఓ ఎమోజీని పోస్ట్ చేశారు. వీరి పోస్టలు చూసినవారంతా సినిమా -టైటిల్‌కు తగినట్లుగానే వార్ చేసుకుంటున్నారని కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరు వారియర్స్ చేసుకున్న యుద్ధం మరో 10 రోజుల్లో మీ ముందుకురానుందని ఎన్టీఆర్ తెలిపారు.




# 'స్పిరిట్' హీరోయిన్‌కి ఊరట దక్కినట్లేనా!

ఇండస్ట్రీలో అడుగు పెట్టిన దాదాపు ఐదేళ్ల తర్వాత 'యానిమల్' సినిమాతో త్రిప్తి డిమ్రికి బ్రేక్ దక్కింది. రణబీర్ కపూర్ హీరోగా సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో వచ్చిన యానిమల్ సినిమాలో త్రిప్తి చిన్న పాత్రలోనే నటించింది. అయినా కూడా హీరోయిన్‌గా నటించిన రష్మిక మందన్న పాత్ర కంటే త్రిప్తి పాత్రకు వెయిట్ ఎక్కువ లభించింది. అంతే కాకుండా ఆ సినిమాతో త్రిప్తి బాలీవుడ్‌లో ఒక్కసారిగా స్టార్ అయింది. యానిమల్ విడుదలకు ముందు త్రిప్తి ఇండస్ట్రీలో సగానికి పైగా తెలియదు. కానీ ఎప్పుడైతే యానిమల్ హిట్ పడిందో అప్పటి నుంచి త్రిప్తి గురించి చర్చ మొదలైంది. 2023 చివర్లో యానిమల్ సినిమాతో వచ్చిన త్రిప్తికి ఆ ఒక్క సినిమా కారణంగా గత ఏడాది అంటే 2024లో ఏకంగా మూడు సినిమాలు చేసే అవకాశం దక్కింది. త్రిప్తి వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేసింది. గత ఏడాదిలో త్రిప్తి నటించిన బాడ్ న్యూజ్, విక్కీ విద్యా కా వో వాలా వీడియో, భూల్ భులయ్యా 3 సినిమాలు విడుదల అయ్యాయి. మూడు సినిమాలు కమర్షియల్‌గా అనుకున్న స్థాయిలో ఆడలేదు. దాంతో త్రిప్తి పై మెల్ల మెల్లగా నెగిటివిటీ ప్రారంభం అయింది. ఈ ఏడాది అది కాస్త ఎక్కువ అయింది. త్రిప్తిని కావాలని కొందరు బాలీవుడ్‌కు చెందిన సీనియర్ హీరోయిన్స్ పీఆర్ టీమ్స్ టార్గెట్ చేశాయి, నెగిటివ్‌గా ప్రచారం చేస్తున్నారు అనే చర్చ మొదలైంది. ఆ సమయంలో ప్రభాస్ స్పిరిట్ సినిమా నుంచి దీపికా పదుకునేను తొలగించి త్రిప్తిని ఎంపిక చేయడంతో ఒక్కసారిగా ఆమె గురించిన చర్చ జరగడం మొదలైంది. త్రిప్తిని డీగ్రేడ్ చేస్తూ విమర్శలు చేసిన వారు చాలా మంది ఉన్నారు. వరుసగా ఫ్లాప్స్ పడుతున్న సమయంలో, తీవ్రమైన విమర్శలు ఎదుర్కొంటున్న సమయంలో త్రిప్తికి 'ధడక్ 2' కాస్త ఊరట కలిగించిందని చెప్పాలి. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించిన మొదటి చిత్రం ధడక్. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకోక పోయినా జాన్వీ మొదటి సినిమా కావడం వల్ల అందరికీ గుర్తుండి పోయింది. అందుకే ఆ ఫ్రాంచైజీలో లవ్ స్టోరీతో సిద్ధాంత్ చతుర్వేది హీరోగా త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటించిన 'ధడర్ 2' వచ్చింది. సినిమాకు మొదటి నుంచి కూడా కాస్త నెగటివ్ ప్రచారం ఉంది. దాంతో ఓపెనింగ్ ఆశించిన స్థాయిలో అందుకోలేదు. కానీ సినిమా విడుదల తర్వాత మెల్ల మెల్లగా మౌత్ టాక్‌తో పాజిటివ్ కలెక్షన్స్ వైపు అడుగులు పడుతున్నాయి. రెండో వారంకు ఖచ్చితంగా సినిమా పుంజుకుంటుందనే నమ్మకంను మేకర్స్‌తో పాటు, బాక్సాఫీస్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# జటాధర ఫస్ట్ లుక్ అదుర్స్

సుధీర్ బాబు హీరోగా ప్రతిష్టాత్మకంగా రూపొందుతోన్న చిత్రం 'జటాధర'. వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో సుధీర్ బాబుతోపాటు బాలీవుడ్ హీరోయిన్ సోనాక్షి సిన్హా, శిల్పా శిరోద్కర్, రవి ప్రకాష్, ఇంద్ర కృష్ణ, నవీన్ నేని, శుభలేఖ సుధాకర్, రాజీవ్ కనకాల, ఝాన్సీ నటిస్తున్నారు. జటాధర చిత్రాన్ని ప్రేరణ అరోరా, శివన్ నారంగ్, అరుణ అగర్వాల్ నిర్మిస్తుండగా.. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్ ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేయగా. ఈ సినిమా నుంచి సాలిడ్ అప్డేట్ ఇచ్చేందుకు చిత్ర యూనిట్ రెడీ అయ్యింది. 'జటాధర' మూవీకి సంబంధించిన టీ-జర్ ను ఆగస్టు 8న విడుదల చేయబోతున్నట్లు- అధికారంకంగా ప్రకటించారు . అలాగే ఓ పవర్ ఫుల్ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ప్రజంట్ ఈ న్యూస్ వైరల్ అవుతుండడంతో సుధీర్ బాబు అభిమానులు ఫుల్ ఖుష్ అవుతున్నారు.



# కియారా బికినీ అందం సీజీ కాదు, నికోల్ క్లారిటీ

హృతిక్ రోషన్ హీరోగా, ఎన్టీఆర్ కీలక పాత్రలో నటించిన వార్ 2 సినిమా విడుదలకు రెడీగా ఉంది. ఇప్పటికే సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు మొదలు అయ్యాయి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో హీరోయిన్‌గా కియారా అద్వానీ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా కియారా అద్వానీ ఇప్పటి వరకు చాలా సినిమాల్లో నటించింది. చాలా సినిమాల్లో అందాల ఆరబోత చేసింది. బికినీ కూడా ధరించింది. కానీ వార్ 2 కోసం కియారా అద్వానీ ధరించిన బికినీ బాగా పాపులర్ అయింది. కియారా అద్వానీ బికినీ లుక్‌కి మొత్తం సోషల్ మీడియా ప్రపంచం షేక్ అయిన విషయం తెల్సిందే. అదే సమయంలో చాలా మంది కియారా బికినీ అందంపై విమర్శలు చేస్తూ ఉంటే, మరికొందరు సీజీ అంటూ ట్రోల్స్ చేయడం మొదలు పెట్టారు. కియారా అద్వానీ బికినీ ఫోటోలను దీపికా పదుకునే బికినీ ఫోటోలతో కంపైర్ చేస్తూ సోషల్ మీడియాలో గత కొన్ని రోజులుగా హడావిడి చేస్తున్నారు. దీపికా పదుకునే అభిమానులుగా చెప్పుకుంటున్న కొందరు కియారా అద్వానీ బికినీ ఫోటోలను విమర్శించడం ఆ మధ్య జరిగింది. ముఖ్యంగా కియారా అద్వానీ బికినీ ఫోటోలు గ్రాఫిక్స్ అంటూ చాలా మంది కామెంట్స్ చేయడం, కొన్ని సాక్ష్యాలు ఇదుగో అంటూ స్క్రీన్ షాట్స్ షేర్ చేయడం, మార్ఫింగ్ ఫోటోలు షేర్ చేయడం చేశారు. కానీ ఎంత నెగిటివ్ ప్రచారం చేసినా కూడా కియారా బికినీ బ్యూటీకి ఏ మాత్రం క్రేజ్ తగ్గలేదు. ఆమె బికినీ ట్రీట్ సినిమాకు ఖచ్చితంగా ప్లస్ అవుతుందని మేకర్స్‌తో పాటు, సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కియారా అద్వానీ బికినీ ఫోటోలపై వస్తున్న విమర్శలకు నికోల్ లిన్‌హారెస్ కేడియా స్పందించారు. వీరు కియారా అద్వానీ యొక్క డైట్ ను చూస్తూ ఉంటారు. కియారాకు మాత్రమే కాకుండా ఎంతో మందికి డైట్ సలహాలు సూచనలు వీరు ఇవ్వడం జరుగుతుంది. కియారా ఫిట్ నెస్ గురించి వారు మాట్లాడుతూ.. ఆమె తిన్న భోజనం చాలా జాగ్రత్తగా తయారు చేయబడింది. ఆహారంలో వాడిన నూనె నుంచి చీజ్ వరకు ప్రతీది కూడా చాలా జాగ్రత్తగా తీసుకుని కుక్ చేయించాం. టిఫిక్‌లో ప్రోటీన్ సమృద్ధిగా ఉన్న ఓట్స్ మరియు వాల్‌నట్స్ ను వాడటం జరిగింది. సహాయంగా ఉండే పలు ఆహార పదార్థాలను ఆమెకు అందించడం ద్వారా ఫిజిక్ చాలా స్టిఫ్‌గా ఉంటుందని అన్నారు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**